Vol. VII
No. 4

27th March, 1966.
(Sunday)
6th Chaitra, 1888 S. E.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

CONTENTS

| | | PAGES. |
|---|---|---|
| Oral Answers to Questions. | .. | 429 |
| Short Notice Questions and Answers. | .. | 453 |
| Written Answers to Questions. | .. | 463 |
| Messages from the Council; | | |
| *re* : The Andhra University (Second Amendment) Bill, 1966. | .. | 533 |
| Sri Venkateswara University (Second Amendment) Bill, 1966. | .. | 533 |
| The Osmania University (Second Amendment) Bill, 1966. | .. | 533 |
| Business of the House. | .. | 533 |
| Points of Information: | | |
| *re* : Andhra University Budget for 1966-67. | .. | 534 |
| *re*: Report of the Select Committee on the Official Language Bill, 1966. | .. | 535 |
| *re* Increment to Village Officers. | .. | 535 |
| Calling attention to matters of urgent Public Importance: | | |
| *re*: Misappropriation of Haqe-Malikina amounts. | .. | 536 |
| *re*: Non-supply of water to the Paddy fields and consequent drying up of crops in Narasapur sub-division, West Godavari District. | .. | 537 |
| *re*: Withering away of crops after transplantation for want of water from K. C. Canal. | .. | 539 |

[P. T. O.]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

---

*Forty-Seventh day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Sunday, the 27th March,* 1966

The House met at Half Past Eight of the Clock.

[MR. DEPUTY SPEAKER IN THE CHAIR]

## ORAL ANSWERS TO QUESTIONS

### EMBEZZLEMENT OF REVENUE BY VILLAGE MUNSIFF KROVVIDI

1062—

*1985 Q.—Sri Vavilala Gopalakrihnayya (Sattenapalli):—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it was a fact that the Tahsildar, Bhimavaram West Godavari has intimated the R. D. O. in his Roc. B. 351144/63, dated 5-9-64 that the Village Munsiff of Krovvidi village has embezzled the revenue collections to the tune of Rs. 13,457.14 paise and recommended for his dismissal;

(b) if so, what was the action taken so far; and

(c) whether it is a fact that the Village Munsiff is continuing in service and is collecting the same amount once again from the same ryots ?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy):—

(a) & (b):—The preliminary report sent by the Tahsildar, Bhimavaram, revealed that an amount of Rs. 13,457.14 paise was embezzled by the Village Munsiff. He was placed under suspension from 5-10-63 pending enquiry into the charges. The enquiry is in progress.

(c) The answer is in the negative.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇప్పుడు ఆయన Service లో ఉన్నాడా అంటే negative అన్నారు. Case పెట్టారు Case ఏమి అయింది?

Sri N. Ramachandra Reddy:—He is under suspension and further enquiry is going on.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):—రెవిన్యూ వసూళ్లలో గ్రామ మునసబులు, కరణాలు దుర్వినియోగం చేస్తున్నారు. ఈ సంధర్భములో కరణాలు రసీదులు యిస్తే మరల రెండవసారి వసూలు చేస్తున్నారు. అలాజరగదని floor లో చెప్పారు. మండపేట గ్రామంలో లక్షల రూపాయలు దుర్వినియోగంచేస్తే...

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—Enquiry చేసిన తరవాత అతన్ని ఏమైనా చేయవచ్చు, కాని opportunity ఇవ్వకుండా మాత్రం ఆవిధంగా చేయడానికి 13 వేలు కాదు 13 లక్షలు దిగమ్రింగినా ఏమిచేయడానికి వీలులేదు. అతడు తప్పుచేశాడన్నట్లయితే తప్పకుండా [illegible]లుకు పంపించడానికి కూడా ప్రయత్నం జరుగుతోంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : — ఆయనగారిని మళ్ళి reinstate చేయాలని D·puty Collector enquiry చేసే ఆలోచన — యిందులో లోపాలు వున్నా criminal case పెట్టకుండా ఊరుకున్నారనేది యదార్థం. దానిమీద వెంటనే criminal case పెట్టి అతన్ని prosecute చేయడానికి ప్రయత్నిస్తారా?

Sri N. Ramachandhra Reddy:—I have no information. However, the hon. Member has got the information. The culput will certainly be prosecuted.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఈ సంధర్భంలో వారికి ఒక communication కూడా పంపించినట్టు చెప్పాను. దానికి యింకో విధంగా అసెంబ్లీలో question వేస్తే వస్తుంది ఏమో అనుకున్నాను. Deputy Collector అతన్ని reinstate చేయడానికి తహశీలుదారు report అని చెప్పారు. అందువల్ల ఇంకో ప్రయత్నం జరుగకుండా వెంటనే criminal చర్యకు పంపించమని అడుగుతున్నారు. ఇప్పుడు ఆయన వసూలు చేయడానికి రశీదులు యిచ్చినట్టుకూడా యిది misappropriations మరల యివ్వమని అడుగుతున్నారు. అవి ఏమైనా protect చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— వంకా సత్యనారాయణగారు యిదే అడిగారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇక్కడ defence case అండి. గవర్నమెంటు రశీదులేదు. ఆయన సంతకంవుంది. అది ఏమి అవుతుంది?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ఏమిటో చూడాలండి. Off handed గా ఏమి చెప్పను, కాని ఎవరినీ రక్షించడానికి ఎవరూ ప్రయత్నం చేయలేదు. Action is also being taken by the Collector to prosecute him under the I. P. C. అన్నప్పుడు వేరే R. D. O. ఎట్లా రక్షించ గల్గుతాడు?

## BANCHARAI POROMBOKE LANDS IN KHAMMAM TOWN

1063—

* 972 Q.—*Sri J. Vengala Rao (Vemsoor)* :—Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) the extent of Government Bancharai and Poramboke lands in the Municipal limits of Khammam Town ;

(*b*) the extent of land (in acres) therein handed over to the Municipality ;

(*c*) whether it is a fact that many people have improperly taken possession of the lands of the Government and constructed hundreds of pucca buildings ; and

(*d*) whether it is a fact that qrivate people sold the Government lands to others claimnig it to be their own ?

*Sri N. Ramachandra Reddy* :—(*a*) Bancharai Acs. 370-12 guntas, Poramboke acs. 5-23 guntas.

(*b*) Acs. 100-00.

(*c*) Yes, as reported by the Collector.

(*d*) No such transactions have been brought to the notice of the Local Revenue Authorities.

శ్రీ జె. వెంగళరావు:—బంజరు భూములు గవర్నమెంటు మున్సిపాలిటీకి hand over చేయకుండా రెవిన్యూ డిపార్టుమెంటు control క్రింద వున్నవాటిల్లో చాలామంది ఆక్రమించిన మాట నిజమేనని Collector Report వచ్చిందని మంత్రిగారు చెప్పారు. అసలు ఇంతకాలమైనా గవర్నమెంటు ఇంతవరకు ఏమైనా చర్య తీసుకుందా?

*Sri N. Ramachandra Reddy* :-According to section 37 (1) of the Municipalities Act, all vacant lands belonging to or under the controı of the Government situate within the local limits of the Municipality shall be deemed to be in the possession or under the control of theCouncil concerned, subject to certain conditions enumcrated in section 37 (1) of the Municipalities Act, 1965. గవర్నమెంటు భూములు మున్సిపాలిటీలో వున్నట్లయితే అవి మున్సిపాలిటీల యొక్క స్వాధీనంలో వున్నట్లు భావించబడుతుంది. దానికి కొన్ని నిబంధనలు కూడా వున్నాయి, ఆ నిబంధనల ప్రకారం ఆ మున్సిపాలిటీవారే చూస్తూ వుంటారు. Encronchment లేకుండా చూడవలసిందని ఆ విధంగా వుందండి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— Rule చదువుతారా?

*Sri N. Ramachandra Reddy* :—Under section 37 (2), the Counci hall keep all such vacant lands free from encumbrances and shal.

restore the possession or control of any such land to the Government free of cost whenever it is required by the Government for their use or for any public purpose.

*Section* 37 (3): The Council shall not

(*a*) construct or permit the construction of any building or other structure on any such vacant land ·

(*b*) use or permit the use of such vacant land for any permanent purpose or

(*c*) alienate such vacant land to any third paty

unless the prior permission of the Government is obtained by the Council therefor after furnishing such information as the Government may require including the usefulness of the land for any housing scheme.

శ్రీ జె. వెంగళరావు:— మినిస్టరు గారు answer చెపుతూ మొత్తం municipal limits లో 300 ఎకరాలు గవర్నమెంటు land వుంది అన్నారు. అందులో 100 ఎకరాలు వారికి hand over చేశామని చెప్పారు. ఈ rule గనుక వర్తిస్తే 100 ఎకరాలు hand over చేయడం అనే సమస్య ఎక్కడ వస్తుంది? మొత్తం 300 ఎకరాలు వారి క్రింద వున్నట్లు ఎందుకు అనుకోలేదు?

*Sri N. Ramachandra Reddy*:—Hand over అంటే—

There are two different aspects. So far as handing over is concerned, these 100 acres have been handed over to the municipality for all purposes—for alienationg, etc. For the rest of 169 acres and odd, the Municipality has not approached the Government. It is also within the municipal limits. The Municipality is expected to supervise all these things and whenever any encroachment takes place, the municipality should take action to evict them. For all these things, there is no proper survey and unless proper survey is donie nothing definite could be known. In the Collector's report, the figures which the Government are now having, they are only approximately given. But actual survey has not been done of the 3 villages so far as this Municipality is concerned. That is why the Collector is also not definite. Action is being taken to survey the whole area. No penalties are being levled at present. Only actual land revenue is being collected from the Municipality and the Municipal Committee in turn is collecting house tax, etc.

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి:— అక్కడ 100 ఎకరాలలో వందలాది ఇళ్ళు కడుతున్నామని చెప్పారు. మరి అక్కడ మునిసిపాలిటీ permission తీసుకొని కట్టాలి. అక్కడ without permission కడుతున్నారు. Demand notice యిచ్చే అధికారం మున్సిపాలిటీకి వుంటుంది. మరి మున్సిపాలిటి ఏమి చేస్తున్నట్లు? Collector ఏమి చేస్తున్నట్లు. Report మాత్రం యిచ్చారు. ఆక్రమంగా కట్టినటువంటి వారిమీద ఏమిచర్య తీసుకున్నారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—మున్సిపాలిటీ వెనువెంటనే action తీసుకోవాలి. గవర్నమెంటుకు సంబంధించిన 169 ఎకరాలకు unauthorised గా occupy చేసుకున్నమాట వాస్తవమేనని report యిచ్చారు. Action will be taken either to regularise or to collect money or to evict.

PUMPING SCHEMES IN THE STATE

1064—

* 564 (884) Q.—*Sarvasri K. Govinda Rao (Anakapalli) and A. Ramachandra Reddy (Bhongir)*:—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state:

(*a*) how many pumping schemes are at present working in our State; (*a*) in Co-operative; and (*b*) in State Sector;

(*b*) what are the maintenance charges per acre in respect of these schemes on an average; and

(*c*) what is the total ayacut under all these schemes?

*The Minister for Irrigation and Agriculture (Sri A.C. Subba Reddy)*:

| | | |
|---|---|---|
| (*a*) Co-operative Sector | .. | 92. |
| State Sector .. | .. | 16. |
| (*b*) Co-operative Sector | .. | The maintenance charges vary from Rs. 25 to Rs. 30 per acre. |
| State Sector .. | .. | Rs. 17 to Rs. 32 per acre. |

(*c*) 94,119 acres.

శ్రీ కె. గోవిందరావు:—State Sector లో crash programmes క్రింద ఏర్పాటుచేసిన స్కీముల maintain charges ఎప్పటినుండి వసూలు చేస్తారు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—ప్రారంభించి, సప్లయి చేసినదగ్గరనుండి వసూలు చేస్తారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం):—Co-operative sector లో కొన్ని, మరికొన్ని private sector లో వున్నవని మంత్రిగారు చెప్పారు. కొన్నింటికి 25, 30 అవుతుంది. ఇవి ఎవరు వసూలుచేస్తారు. రెవిన్యూ వసూళ్లతోపాటు వసూలు చేస్తున్నారా లేకపోతే రైతులు తమంతట తాముగా చెల్లించాలనేది ఏమైనా వుందా? Co-operatives లో యీ పద్ధతి అవలంభిస్తున్నారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— Revenue Department collect చేయవచ్చు అని Law Department వారు advice ఇచ్చారు. రెవిన్యూ ఎరియర్సుతోపాటు collect చేస్తారు.

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) :—అధ్యక్షా, యీ స్కీమ్సు జిల్లా వారీగా ఎలావున్నాయో వివరాలు చెప్పగలరా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—చాలా time తీసుకుంటుంది. చదవమంటే అభ్యంతరంలేదు.

శ్రీ ఎస్. వేమయ్య :— Table పై పెట్టించమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—చదవనవసరంలేదు. Table పై పెట్టండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:-Revenue Recovery Act ప్రకారం వసూలు చేస్తామని మంత్రిగారు చెప్పారు. Co-operatives కు కూడా వర్తింపచేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—వారికి organisation వేరేవుంది. అది వారు కట్టివేస్తారు. Revenue Recovery Act క్రింద collect చేయాలంటే state sector లో collect చేసినవాటికి apply అవుతుంది. Collect చేస్తాం. చదవాలంటే చాలా టైం తీసుకుంటుంది. రెండు, మూడు కాపీలు లైబ్రరీలో పెట్టగలను.

శ్రీ పి. సుబ్బయ్య ( ఎర్రగొండిపాలెం ) :—Co-operative sector లో maintenance charges చాలా ఎక్కువ అవుతున్నాయి. స్కీములు 90 వరకు వున్నాయన్నారు. చార్జీలు ఎక్కువగా వున్నప్పుడు వాటిని తగ్గించడానికి వీలయితే subsidies అయినా చేయకపోయినచో లాభంలేకుండా పోతుంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—State sector లో 17 నుండి 32, Co-operative sector లో 25-50 వరకు వుంది. Cost depends upon the pumping and all these things. కాని ఏదో staff వల్ల వస్తున్నదా ?

శ్రీ కేట బాపయ్య (తిరువూరు):—Co-operative sector maintenance charges ఆ సొసైటీ వసూలు చేస్తుంది కదా! ప్రభుత్వానికి సంబంధం లేదుకదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—లేదని నేను చెప్పను.

శ్రీ కె. గోవిందరావు :—Crash programmes క్రింద sanction అయిన స్కీములు కాకుండా 1966-67 లో మరికొన్ని స్కీములు sanction చేయడానికి proposals వున్నాయా ? ఉన్నచో ఎప్పుడు చేస్తారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇంకా కొంత డబ్బు కేటాయిద్దామంటే చేయవచ్చును. లేనిచో మైనర్ ఇర్రిగేషన్ క్రింద చేసుకుందాము.

### UNUTILISED ACREAGE OF IRRIGATION POTENTIAL UNDER THE T.B. PROJECT.

1065—

*1242 Q.—*Sarvasri C. Bali Reddy* (*Pulivendla*), *K. Satyanarayana* (*Repalle*) and *P.O. Suryanarayana Raju* (*Kosigi*) :-Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state :

(*a*) what is the unutilised acreage of irrigation potential under Thungabhadra Project ;

(*b*) the steps taken to accelerate the utilisation of the irrigation potential created in that area ;

(*c*) whether the Government propose to set up a land utilisation cell ; and

(*d*) if so, when ?

*Sri A. C. Subba Reddy*.—(*a*) About 50,000 acres of black cotton soil under irrigated dry ayacut.

(*b*) Experiments have been conducted in Agricultural Research Farm at Siriguppa and Emmiganur which have proved that light irrigation under irrigated dry condition does not spoil the lands. The Agricultural Department has been doing wide propaganda by conducting experiments on demonstraction plots in ryots holdings to prove that crops like maize, hybrid, cholam have yielded good results.

(*c*) No, sir.

(*d*) Does not arise.

శ్రీ పి. సుబ్బయ్య :— యీ ప్రాజెక్టుక్రింద బ్లాక్ కాటన్ సాయిల్‌ను ఇర్రిగబుల్ డ్రైగా మార్చడంవలన అల్ క్లయిన్‌గా మారినవనే తీవ్రమయిన protest ప్రభుత్వానికి తెలిపారు. నవంబరులో అక్కడ జరిగిన ఒక సమావేశంలో మంత్రివర్గం దృష్టికి తీసుకొని వచ్చారు. దానినిగురించి ఆలోచించారా ? ఇప్పటికైనా దానినుండి విముక్తి చేయడానికి పూనుకున్నారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— మారినవనే రిప్రజెంటేషన్సు వున్నాయి. దానిని తీవ్రంగా ఎదుర్కొంటున్నాము. మారుతవా, లేదా అనే సందేహం యిప్పటికీ వుంది. రైతులు తమకు అవసరం లేదంటే తీసివేయుటకు సిద్ధంగా వున్నాము. ఉత్తర్వులు కూడా జారీచేశాము. On the 1 ft side of Tunga-bhadra Canal మైసూరులో చేస్తే heavy clay soils లో dry irrigated conditions లో బాగా వస్తున్నాయని విన్నాను. ముఖ్యమంత్రిగారుకూడా చెప్పారు. అధికారులుపోయి చూసివచ్చిన తరువాత దానికూడా try చేయాలని చెప్పాము.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) :— ఆ area లో ఆ విధంగా నీరు కట్టుకొంటే చెడిపోతున్నాయిని exclusion కు పెట్టుకొన్న area ఎంత ? క్రొత్తగా ఆయకట్టులో చేరినటువంటి area ఎంత ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఆ వివరాలు నా దగ్గరలేవు.

శ్రీ ఎస్. వేమయ్య :— భూములు మంచిగా వున్నాయి. నీళ్లు పారడం వలన అలా అవుతున్నాయి. అది ఎంతవరకు నిజం ? దానిని నివారించుటకు తీసుకొన్న చర్యలేమిటి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఎమ్మిగనూరు, మైసూరు రాష్ట్రములోవున్న సిరిగుప్పలోని farms లో యీ black cotton soil వుంది. ఈ రెంటిలో try చేయడమేకాకుండా రైతుల పొలాలలో కూడా try చేశాము. బాగా వస్తుందని చూపించాము. ఇప్పటివరకు రైతులకు తృప్తికరంగా లేదుకనుక యింకా try చేయవచ్చును. అవసరంలేదని చెబితే అటువంటి black తీసివేసి red soils లో యివ్వవలసిందని order చేశారు. Red soils వారు చాలామంది కావాలం టున్నారు. దానిని గురించి as a practical agriculturist, I say that there a chance of getting good crop by high irrigation even on black cotton soil.

## SCALES OF PAY OF NIZAM SAGAR AND POCHARAM PROJECT EMPLOYEES

1066—

* 1031 (1434) Q.—*Sarvasri K. Ramachandra Reddy (Ramannapet) and B. Dharma Bhiksham (Nalgonda)*:—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state:

(*a*) whether it is a fact that the G.O. No. 1044, dated 24-6-1959 regarding fixation of salaries is not yet implemented for the Nizam Sagar and Pocharam Project Employees of all categories; and

(*b*) why the G.O. No. 3012 dated 12-9-1956 for gratuity and Provident Fund to the Nizam Sagar and Pocharam Projects employees is not implemented as yet?

*Sri A.C. Subba Reddy* :-(*a*) Does not arise as G. O. No. 1044, dated 24-6-1959 does not apply to work-charged establishment.

(*b*) G.O. No. 3012, dated 12-9-1956 applies only to the workers of Nizamsagar Project. The question of implementation of the benefits of Provident Fund to the workers engaged on Nizam Sagar Project is under correspondence with the Accountant General and in the meanwhile gratuity is being paid to the retired dependents of the deceased workers.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, ఈనాటివరకు నిజాంసాగర్ ప్రాజెక్టుక్రింద ఉండేవారికి హాళీలోనే ఇస్తున్నారుగాని, కల్దారులో ఇవ్వటంలేదని మంత్రిగారి దృష్టికి తెచ్చారు. 1959 లో జి. ఓ. ఇష్యూచేశారు. కాని యీనాటికీ అది వర్తించదు అంటారు. అది ఏమి సంగతి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—మొన్ననే డిసైడ్ చేశారని డిమాండ్ సంద ర్భంలో చెప్పాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—చాలాసార్లు రిప్రజెంట్ చేసినప్పటికి హాళీలోనే ఇస్తున్నారు. ఇప్పుడు హాళీ కాయిన్ లేనప్పటికి ప్రత్యేకించి హాళీ లెక్కనే

వారికి మాత్రమే ఎందుకు ఇవ్వటం జరుగుతున్నది ? ఇప్పటినుండి కల్దారులో ఇవ్వాలని నిర్ణయిస్తే ఇదివరకటినుండి వస్తున్న డిఫరెన్స్ కూడ యివ్వటానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—హాలీ లెక్కలో ఇవ్వటం పొరపాటే. ఇటీవలనే దానిని సడలించి, రుపీ లెక్కలో ఇవ్వటం జరుగుతున్నది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఆ రెంటికి ఉన్న తేడా వారికి ఇప్పిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— అది ఆలోచించాలి.

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి :—7 సంవత్సరములనుండి హాలీలో నే యిస్తున్నారు. అనేక సందర్భాలలో రిప్రజెంట్ చేస్తూనే వున్నాము. దానికి డిమాండ్ సందర్భంలో చెప్పామంటారేమిటి ? ఏమి చెప్పారు ?

(No answer)

BLACK MARKETING OF FERTILISERS.

1067—

* 1855 Q.—*Sarvasri K. Govinda Rao and P.O. Satyanarayana Raju:*—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state :

(*a*) District-wise number of cases of blackmarketing of fertilisers in the State that have come to the notice of the Government so far during this year ;

(*b*) in how many cases (district-wise) action was taken against the blackmarketers and prosecutions launched ; and

(*c*) number of cases (district-wise) still pending ?

*Sri A.C. Subba Reddy:*—(*a*), (*b*) and (*c*) A statement is placed on the Table of the House.

[ *Statement*

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

*Vide* Clauses (*a*), (*b*) and (*c*) of L.A.Q. No. 1067 (*1855).

| Name of the district. | Number of cases of alleged black marketing of fertilisers that have come to notice during 1965. | Stage of the cases of alleged black marketing. | | | |
|---|---|---|---|---|---|
| | | Number of cases in which action was taken against the black marketeers and prosecutions launched. | Number of cases referred to the subordinate officers for necessary action and disposal. | Number of cases in which no action was considered necessary. after enquiry. | Number of cases under correspondence. |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| Adilabad .. .. | 2 | .. | .. | .. | 2 |
| Anantapur .. | 2 | .. | .. | .. | 2 |
| Chittoor .. .. | .. | .. | .. | .. | .. |
| Cuddapah .. | 3 | .. | .. | 1 | 2 |
| East Godavari .. | 11 | .. | 4 | 2 | 5 |
| Guntur .. .. | 27 | .. | 8 | 9 | 10 |
| Hyderabad .. | 1 | .. | .. | 1 | .. |

| | | | | | |
|---|---|---|---|---|---|
| Karimnagar .. | .. | .. | .. | .. | .. |
| Khammam .. | 1 | .. | .. | .. | 1 |
| Krishna .. | 8 | .. | 2 | .. | 3 |
| Kurnool .. | 9 | 1 | .. | 1 | 7 |
| Mahbubnagar .. | 2 | .. | 1 | .. | 1 |
| Medak .. | 8 | .. | 1 | 2 | 5 |
| Nalgonda .. | 2 | .. | .. | 1 | 1 |
| Nellore .. | 4 | .. | .. | .. | 4 |
| Nizamabad .. | 4 | 2 | .. | .. | 2 |
| Srikakulam .. | 14 | .. | 7 | 2 | 5 |
| Visakhapatnam .. | 1 | .. | .. | .. | 1 |
| Warangal .. | 1 | .. | .. | .. | 1 |
| West Godavari .. | 24 | .. | 2 | 6 | 16 |
| Total .. | 124 | 3 | 25 | 28 | 68 |

శ్రీ కె. గోవిందరావు :— దీని ప్రకారం మొత్తం 124 కేసులలో 68 కేసులు ఇంకా కరస్పాండెన్స్‌లో ఉన్నవని, యాక్షన్ తీసుకొన్నవి 3 అని, పెండింగ్ డిస్‌పోజల్‌లో ఉన్నవి 53 అని అన్నారు. ఈ మొత్తం కేసెస్ బట్టి చూసినపుడు, ఇంత తీవ్రంగా బ్లాక్ మార్కెట్ జరుగుతుంటే, ప్రభుత్వం యాక్షన్ తీసుకోవటం ఇంత స్లోగా ఉండటానికి కారణం ఏమిటి ? ఎక్కువ శ్రద్ధ తీసుకోవటంలేదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— జాప్యం అవుతున్నదని తెలుస్తోంది. కాని రూల్సు-The rules are such that if a fertilizer is transported from one district to another, it is not liable to anything. రాష్ట్రంలో ఒక జిల్లా నుండి ఒక జిల్లాకు పోతుంటే పట్టుకోటానికి వీలులేదు. ఇవన్నీ సెంట్రల్ గవర్నమెంట్ నోటీసుకు తీసుకువచ్చాము. I have brought it to the notice of the Central Government and asked th m to give me nccessary instructions so that I can put an end to this.

శ్రీ పి. వి. రమణ ( కొండకర్ల ) :— ఈ బ్లాక్‌మార్కెటింగ్‌లో ఎన్ని కేసులు కో-ఆపరేటివ్స్‌కు సంబంధించినవి ? ఎన్ని యితరులకు సంబంధించినవి ఉన్నవి ?.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—అది వేరే ప్రశ్న—

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—వీటన్నింటికి మన రాష్ట్ర ప్రభుత్వంయొక్క ఆలస్యం ఉన్నదేమో. ప్రజలకు సంబంధించిన ఇటువంటివాటి విషయంలో బ్లాక్‌మార్కెట్ జరుగుతుంటే, అమెరికాలాంటి దేశాలలో లైఫ్ సెంటెన్స్ కూడ యిస్తారని చెబుతూ వుంటారు. అటువంటప్పుడు మన ప్రభుత్వం ఇంత ఆలస్యం ఎందుకు చేస్తోంది ? వెంటనే చర్య తీసుకోటానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇటువంటివి జరిపించాలనికాదు. వెంటనే చర్య తీసుకొనవలసినదే. అయితే దీనికి కంబర్సమ్ ప్రొసీజర్ ఉన్నది. గవర్నమెంట్ ప్లీడర్ ఉద్దేశ్యం అడగాలి. ప్రైమఫేసి కేసు ఉంటే, పోలీసుకు అప్పగించాలి. వారు ఇన్‌వెస్టిగేట్ చేయాలి. ఇది సెంట్రల్ గవర్నమెంట్ యాక్టుక్రింద వస్తుందికాబట్టి, వారిని అడిగాను. ఇంత కంబర్సమ్ ప్రొసీజర్ అక్కరలేదు. స్టేట్ గవర్నమెంట్ డీల్ చేయటానికి కంప్లీట్ పవర్స్ ఇమ్మనమని వ్రాశాము. తప్పకుండా దీనిలో బ్లాక్‌మార్కెటింగ్ అరికట్టటానికి వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంలోనే వున్నాము. కాని ప్రొసీజర్‌లో ఇబ్బందుల వల్ల త్వరగా ఏమి చేయటానికి వీల్లేని పరిస్థితులు ఉన్నవి.

శ్రీ ఎస్. జగన్నాథం (నరసన్నపేట) అయితే వచ్చిన కేసులన్నీ ఎంక్వయిరీకి పంపారా ? కొన్నే పంపారా? ఎంక్వయిరీ ఎవరు చేశారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—దీనిక్రింద ఎంక్వయిరీ చేయటానికి వీరికి పవర్ ఉంది. Inspectors above the rank of a Sub-Inspector. Commercial tax officers above the rank of A. C. T. O. Special Agricultural Officers for Fertilizers. వీరికి పవర్స్ ఉన్నవి. వీరు ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్ చేసి, కేసు ఉన్నది అంటే—There are so many fertilizers that come under the Control Order. There are so many others that will not come under the Control Order. After preliminary investigation, if a prima facie case is found, it goes to the Police and the Police will enquire into it.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :— దీనిలో గుంటూరుకు, పశ్చిమ గోదావరి జిల్లాకు అగ్రతాంబూలములాగా కనబడుతున్నది. గుంటూరులో 27, ప. గోదావరి జిల్లాలో 24 ఉన్నవి. ఇంత విపరీతంగా జరుగుతుంటే— "No action is found necessary" అన్నారు. అదే విధంగా గుంటూరులో కూడ "No action is necessary" అన్నారు. ఈ రెండు జిల్లాలలో యీ బ్లాక్ మార్కెటింగ్ కేసులు ఎక్కువగా ఉన్నవి. అక్కడే మీ పార్టీ ప్రాతినిధ్యంకూడ ఎక్కువ వున్నది. వీటినిగురించి ప్రత్యేకశ్రద్ధ వహించి, యీ ఎరువుల డిస్ట్రిబ్యూషన్—ముఖ్యంగా ఇది మార్కెటింగ్ సొసైటీద్వారా జరుగుతోంది. ఆ సొసైటీలో ఉన్న డైరక్టర్సును వెంటనే మార్చితే ఇది తగ్గుతుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఈ కేసెస్ అన్నీ మార్కెటింగ్ సొసైటీస్‌కు సంబంధించినవి కావు. ప్రయివేటు వారుకూడ వున్నారు. చాలా:సుట్టుకు ఒరిస్సా నుండికూడ ఇక్కడకు వస్తున్నవి. నా ఉద్దేశ్యం ఏమిటంటే—అది స్ట్రిక్ట్‌గా ఆపితే—పంట తగ్గుతుందేమో...కాని దానికోసమని బ్లాక్‌మార్కెట్‌ను ఎంకరేజ్ చేస్తున్నానని అనుకోకండి. కేసులు పట్టుకొంటూనే వున్నాము. కాని ప్రొసీజరులో ఇబ్బందులు ఉన్నవని చెప్పాను. మనకు పూర్తిగా పవర్స్ ఉంటే, సత్వరంగా ఎంక్వయిరీ చేయించి చర్యలు తీసుకొని బ్లాక్‌మార్కెటింగ్ లేకుండా చేయగలం.

శ్రీ డి. పాపారావు (నగరికటకం) :— అధ్యక్షా, ఎరువుల దిగుమతి తక్కువ అవటంవల్ల బ్లాక్‌మార్కెట్ జరుగుతున్నది కాబట్టి ఎరువులు ఎక్కువ సప్లయిచేస్తే అందరికి అందుబాటులో ఉండి, యీ బ్లాక్‌మార్కెట్ తగ్గుతుంది కాబట్టి ప్రభుత్వం అందుకు కృషిచేస్తుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— అందుకే కొత్తగూడెంలో, విశాఖపట్నంలో ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీస్ కట్టాలని ప్రయత్నం చేస్తున్నాముకదా.

శ్రీ వి. సన్యాసినాయుడు (ఎలమంచిలి) :—విశాఖజిల్లాలో కోటపాడు పంచాయితీ సమితిలో యీ ఎరువుల బ్లాక్‌మార్కెట్ గురించి ఏమైనా తగాదా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—వారు ప్రత్యేకస్థలం గురించి అడుగుతున్నారు. వేరే ప్రశ్నవేస్తే జవాబు చెబుతాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల) :— ఇవాళ స్టేట్‌మెంట్‌లో ఇచ్చిన కేసులన్నీ ఇండివిడ్యువల్సువి అని చెప్పారు. కో-ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్‌వి వేయలేదు అన్నారు. వాటికి ప్రత్యేకమైన స్టేట్‌మెంట్ తర్వాత ఇస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— నేను ఇండివిడ్యువల్స్‌వి అని చెప్పలేదు. బ్లాక్‌మార్కెట్ కేసులు ఎన్ని కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్నవో, ఎన్ని ఇండివిడ్యువల్ కేసెస్‌యో చెప్పటానికి ఆ ఇన్‌ఫర్మేషన్ నాదగ్గర లేదు.

శ్రీ సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) :— మెదక్ జిల్లాలో 8 కేసులు పట్టుబడితే, ఒక కేసుమీదనే యాక్షన్ తీసుకొన్నామన్నారు. ఆయన పేరు ఏమిటి? మిగతా 7 కేసులమీద యాక్షన్ తీసుకోబడకపోవటానికి కారణం చెబుతారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— పర్టిక్యులర్‌గా ఆ కేసులు ఏమిటో చెబితే నేను జవాబు చెబుతాను.

శ్రీ కె. నరసయ్య :— ఈ ఎరువుల విషయంలో అమోనియాసల్ఫేట్ ఒక భాగంగా ఉంది. అది వ్యవసాయంతోబాటు, కాపుసారాయి,వ్యవసాయానికి కూడ ఉపయోగపడుతున్నది. అమోనియాసల్ఫేట్‌వల్ల కాపుసారాయి వ్యవసాయంకూడ పురోభివృద్ధి అవుతున్నది. అందుచేత యీ కాపుసారాయి అరికట్టాలంటే, యీ అమోనియాసల్ఫేట్ బంద్ చేయాలి. అందుకు ప్రభుత్వం చర్యతీసుకొంటుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— కాపుసారాయి తయారవుతున్నది కాబట్టి, యీ అమోనియాసల్ఫేట్ అక్కరలేదంటే, ఆహార ధాన్యాల ఉత్పత్తియే తగ్గుతుంది. కాపుసారాయి ఏమి ఉన్నదో తెలియదుగాని, యీ ఫెర్టిలైజర్ మానివేయటంవల్ల ఉపయోగంలేదు. అది మానివేయటానికి వీలులేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— బ్లాక్‌మార్కెట్ జరిగిన కేసులలో విత్‌డ్రా చేసినవి ఎన్ని, ఎందువల్ల చేయబడినవి, వారిపేర్లతోసహా, కంప్లీట్ లిస్టు టేబుల్‌మీద పెట్టిస్తే, మళ్లీ రేపో ఎల్లుండో యీ క్వశ్చన్ టేకప్ చేద్దాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మళ్లీ టేకప్ చేయడమన్నది లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— విశాఖలో ఒకటే కేసు పెట్టారు. అది వారి నోటీసుకు వచ్చింది. ఒక కేసే కాబట్టి వారి నోట్లో ఉంటుంది. కొంచెం చెప్పమని కోరుతున్నాను.

Sri A. C. Subba Reddy:— The case was entrusted to the Crime Bra ch C. I. D. on 7-10-1965 after preliminary departmental investigation. Investigation is completed, and the opinion of the Hand-Writing Expert on certain questio able documents is awaited.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— పేరు అడిగాను.

(No Answer)

శ్రీ వంకా సత్యనారాయణ :— పశ్చిమ గోదావరిజిల్లాలో నిడదవోలులో జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్‌వారి గోడవున్ నుండి బ్లాక్‌మార్కెట్‌లో సరుకు పంపుతుంటే పట్టుకొన్నారు. పట్టుకొని రెండేళ్లు అయింది. ఆ కేస్ అతీ గతీ లేదు. దానిని గురించి చెబుతారా?

(No Answer)

శ్రీ సి. విఠల్ రెడ్డి :— మెదక్ జిల్లా నర్సపూర్ తాలూకా శివంపేటలో యీ బ్లాక్‌మార్కెట్ ఎరువులు పట్టుబడ్డాయి. వారిపైన ఏమి చర్య తీసు కొంటున్నారో చెబుతారా?

Sri A. C. Subba Reddy:—14 bags of standard texture Hyderabad Chemical Fertilizers from the house of Golla Venkatesam,.... On receipt of the opinion of the Public Prosecutor, the D. A. O. has been instructed to get the complaint drafted by the Public Prosecutor and the same filed in the Court. The case registered in Cr. No. 32-65 of Sivampet Police Station and is pending for orders of the District Collector.

శ్రీ సి. విఠల్ రెడ్డి :— కేస్ రిజిస్టర్ అయినదిగాని, చార్జిషీట్ కాలేదు. డిలే ఎందుకు అవుతున్నది?

Sri A. C. Subba Reddy:— The D. A. O. has been instructed to get the complaint drafted by the Public Prosecutor and the same filed in the Court.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అధ్యక్షా, వంకా సత్యనారాయణగారి ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పలేదండి. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పటం మంత్రిగారికి ఇబ్బంది అయితే అది వేరే విషయము. వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీయే నిడదవోలులో రెండు సంవత్సరాల క్రిందట ఎరువులు బ్లాక్‌మార్కెట్ చేస్తుంటే పట్టుకొన్నారు. ఆ కేస్ ఏమయినది? ఆ మార్కెటింగ్ సొసైటీ ఏమయినది? ఇంకా బ్లాక్‌మార్కెట్ చేయమని అది అట్లాగే అట్టేపెట్టారా? ఏమి చేస్తున్నారు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఘనమే సహాయం చేస్తూఉంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఆయన మీ పార్టీ వాడండి. ఎక్స్ పార్లమెంట్ కాంగ్రెస్ మెంబర్.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— మా పార్టీవారు చాలా మంచివారు. మీ పార్టీవారికి కూడ సహాయం చేస్తూ ఉంటారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— తొమ్మిదిన్నరవరకు ఇదే ప్రశ్న నడుస్తుంది.

*Sri Pillalamarri Venkateswarlu:* You have allowed so many supplementaries, Sir.

*Mr. Deputy Speaker:* It is not a question of myself allowing it.

*Sri Pillalamarri Venkateswarlu:* With your permission, all the questions are being raised.

*Mr. Deputy Speaker:* When I wanted that we should go to the next question, the hon. Member said 'no'. Everyone is an important question.

*Sri Pillalamarri Venkateswarlu:* It is within your discretion, Sir.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—అదే వారి దగ్గర ఉండేది. చల్లగా simple గా వేస్తారు Minister answer చేయలేదు అని అర్థం వచ్చేటట్లు, what is this Sir.

Sri K. Subba Rao (Hindupur) :— Point of order, Sir. Question hour ఉండేది information యిచ్చేదానికిగాని ఒక question కు దేశంలో ఉండేవన్నీ అడిగే దానికి అవకాశంలేదు. అటువంటివి allow చేయ కూడదని నేను చెపుతున్నాను.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :—అది point of order లో రాదు. Allow చేయడమా లేదా అని discretion లో వస్తుంది.

శ్రీ కె. సుబ్బారావు :—Three times కంటె జాస్తి ఎక్కడా information యిచ్చే దానికిలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అదంతా table మీద పెట్టమనండి. ఇంక ఒక్క supplementary question కూడ అడగము.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఎన్ని అయినా అడగమనండి నేను సిద్ధంగా ఉన్నాను different stages ending ఇదంతాTable మీద పెట్టడము it is not in the public intrest.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— మినిస్టర్ గారు చాల జాగ్రత్తగా సమాధానాలు చెబుతూ ఉంటారు. వెతుకుతూ ఉంటారు, Time అయిపోయింది. గం॥ 9-30 అయిపోయింది కూర్చోండి అంటారు. అందువల్ల let him place it on the Table చాలా ముఖ్యమైన విషయము. I request you to agree

Mr. Deputy Speaker— He says there are certain things which need not be placed.

Sri Pillalamarri Venkateswarlu :— They have to be placed sir. దీనికి సంబంధించిన question కు సంబంధించని విషయాలు మాకు అక్కరలేదు. దీనిలో ఉన్నటువంటి six columns కు సంబంధించిన విషయాలు Table మీద పెట్టించండి.

Mr. Deputy Speaker :—Why not the hon. Minister place those things on the table of the House ?

Sri Pillalamarri Venkateswarlu :—They will have full information.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ఏది పెట్టజాలతారో అది పెట్టండి.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి:—ఏది పెట్టమంటే అది పెడతాను. వాళ్ళకు కావలసినది మట్టుకు అక్కడ ఉండదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఏవి పెట్టాలో నేను చెపుతున్నాను. Number of cases అనేదానిలో వాళ్ళపేర్లు, వివరాలు, in how many cases action was taken ఎవరివి, దానివివరాలు, quantity, ఏ ఆఫీసర్లకు refer చేసినది dispose చేసినది. అలాంటి cases dature. Punishment యిచ్చినవి, కేసులు పెట్టనటువంటివి ఏ కారణాలవల్ల withdraw చేసినది. వాళ్ళపేర్లు. ఇవన్నీ పెట్టించండి.

Mr. Deputy Speaker :—If they want more information, please collect it and place it on the Table of the House.

Sri A. C. Subba Reddy :— I will place it on the Table of the House.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— వాళ్ళు అడిగింది ఏమంటే ఎవరికి ఎంత quantity పేర్లు దానిలో ఏమి ఫరవాలేదు. That the Minister could do it I think.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—Some information or any information మాకు అక్కరలేదు. ఈ question కు సంబంధించినదే ఈ columnsలో ఉన్నటువంటివి ఆ వివరాలన్నీ యివ్వమనండి.

శ్రీ ఏ. సి.సుబ్బారెడ్డి:—వారు అడిగిన ప్రశ్నకు పెడతాను. వంకా సత్యనారాయణగారు అడిగిన information నేను తప్పకుండా పెడతాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మినిష్టర్ గారు యింత మడతపేచీలు పెట్టి మాట్లాడితే మేము ఎక్కడ తట్టుకుంటాము ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:—వెంకటేశ్వర్లుగారు యిప్పుడు చెప్పారు. కొన్నివివరాలు దానిలో పెట్టడానికి ఏమైన అభ్యంతరం ఉన్నదా ? ఏమి అభ్యంతరాలు ఉండకూడదు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఆ వివరాలు వ్రాసి యివ్వమనండి. కేసులకు దీనివల్ల ఏమి యిబ్బంది లేదు అంటే పెడతాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఎవరికి యిబ్బంది ? ఏమిటి ? నాకు అర్థం కాదు. It is your discretion.

*Mr. Deputy Speaker* :—He will do it.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—వివరాలు కాగితం మీద వ్రాసి యివ్వండి అంటే ఏమిటి ఈ procedure ? పెటిషనులు అయితే మీకు యిస్తూనే ఉంటాము.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— వాళ్లు అడిగింది ఏమంటే—quantity ఎంత యిచ్చారు. District wise whatever the names to whom we have given.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Cases చేసినది, ఎందువల్ల withdraw చేశారు. వాళ్ళ పేర్లు? కేసు పెడితే ఏమి అయింది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— కేసులు ప్రభుత్వం ఏమి withdraw చేయలేదు. ఒక్క case కూడ withdraw చేయలేదు. కేసులు పెట్టకుండా పోయి ఉండ వచ్చును గాని కేసులు పెట్టి withdraw చేయలేదు. ఆ కేసులు పెట్టకుండా ఉండాలంటే—there is a Legal Department. We have to consult them. Legal department must advise us to file the case and then only the case would be filed. Arbitrary గా case file చేస్తే యిదేమి democracy అనుకున్నారా? ఏమి అనుకున్నారు?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— సుబ్బారెడ్డిగారి దగ్గర democracy చాల బాగా అవుపడుతున్నది. ఇది democracy అని జ్ఞాపకం చేస్తున్నారు. చాల సంతోషం. వారు కూడ జ్ఞాపకం పెట్టుకున్నారు. దీనిలో యిచ్చిన ఇనఫర్మేషనే వివరాలు అన్నీ యివ్వమని అడుగుతున్నాము. దానిలో మనుష్యుల పేరులు, కేసులు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— Example చెప్తాను వినండి. ఒక కేసువారు అడిగినదానికి జవాబు చెప్తాను. 83 bags ఒక rice mill లో పట్టుకున్నారు. As no body claimed the siezed stock, the D. A. O. was asked to sell the stocks departmentally and credit the proceeds to Government.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఆ rice mill ఎవరిది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇక్కడ ఏ పార్టీ వాళ్ళది అన్నది లేదు.

శ్రీ పి. సుబ్బయ్య :— ఆ మిల్లు ఉన్నదిగదా ? ఏ మిల్లులో ? ఎక్కడ ? వివరాలు తెలుసుకోవచ్చునా ?

Mr. Deputy Speaker :— What is all this ? I do not understand.

Sri Pillalamarri Venkateswarlu :— You ask the Minister why he is doing all this. మమ్మల్ని అంటారు ఏమిటి ? మీరు చెప్పినట్లు మేము కూర్చుంటే ? వారు ఏదో చూసి rice mill అని ఒక పేరు సగంలో ......

Sri A. C. Subbareddy :— I said rice mill in Tadepalli. That is my information. If he wants any further information, he can put another question.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— Questions అవసరం లేదు. సమయంలేదు. మీరు ఆ information అడిగినది Table మీద పెట్టేయండి, లేకుంటే library లో పెట్టేయండి.

Sri A. C. Subbareddy :—Whatever information that I can safely put on the Table, I will put it.

Sri Tenneti Viswanatham :— Tomorrow.

Sri A. C. Subba Reddy :— Not tomorrow. For another 10 days I cannot do it. As it is I can place it, Sir. If they want names and all that, I must send it to the districts and find out the names. If I can get it, I will do it.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—వారి దగ్గర ఉన్న information మధ్యాహ్నమునకు పెట్టమనండి. తరువాత చూద్దాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— దగ్గర ఉన్నది library లో పెట్టవచ్చు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— దగ్గర ఉన్నది type చేయించి పెట్టమంటే రేపో, ఎల్లుండో పెడతాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— మిగిలింది ఎప్పుడు పెడతారు ?

Mr. Deputy Speaker :— He will have to collect and do it. Black market జరిగింది ఏమైన వస్తుందా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అది వచ్చినా రాకపోయినా దొంగలు బైట పడతారు.

PROCUREMENT OF PADDY IN MEDAK DISTRICT.

1068—

*2272 (A) Q.—*Sri A. Vasudeva Rao (Husurnagar)*: Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state :

(*a*) what are the agencies proposed or nominated to procure the paddy in Medak district ; and

(*b*) whether these agencies have started to procure the paddy till 30-12-1965 ?

*Sri A.C. Subba Reddy :* (*a*) The Food Corporation of India was the authorised agent of Government for procurement of paddy under the Andhra Pradesh Paddy Procurement (Levy) Order, 1965 in all the districts where the paddy levy scheme was in force. The Corporation has collected levy through sub-agents comprising of private persons and Co-operatives, operating at firka level. The paddy levy order has since been rescinded with effect from 3-3-1966.

(*b*) Yes Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Agency ని వారికి యిచ్చాము అన్నారు. వాళ్లు మళ్ళీ sub-agencies ను వేశారా ? వాళ్ళు అదనంగా over head charges 10 రూపాయలవరకు వేస్తున్నారు అన్నారు. అది యదార్థమేనా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇక్కడి ప్రశ్న—"What are the agencies proposed or nominated to procure" అని. ఆ order పోయింది. ఆ order force లో లేదు, తీసివేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఎవరిని agency గా వేశారు? Individuals నా, co-operatives నా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—చెప్పానుగదా ! Answer చదివినప్పుడు వింటే ఫరవాలేదు. The Corporation has collected levy through sub-agents comprising of private persons, co-operatives operating at the Firka level.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— Sub-agents, co-operatives అంటే వారు ఎవరో చెప్పాలి. ఊరికే sub-agents, co-operatives అనేశారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఈ రాష్ట్రంలో ప్రతి ఫిర్కాలో ఎవరెవరు అని చెప్పాలి అంటారా ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ప్రతి District లో పెద్ద Co-operatives చెప్పండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ; —Co-operatives అన్నీ ఉన్నాయి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఏ యే Co-operatives ద్వారా ?

Sri A. C. Subba Reddy :— The Registrar was there in the field. He has to recommend and naturally the F.C.I. has given them. There is no complaint between the Co-operative department and the F.C.I.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ఏ యే Co-operative Stores, Consumer Co-operative Stores, District level లో Co-operative Stores ఏమిటి ?

Sri A. C. Subba Reddy : —Sir, there are co-operative stores with bye-laws to conduct this business. All such stores which wanted this business were given.

Sri Tenneti Viswanatham:—They were not given as a rule. They were given to some.

Sri A. C. Subba Reddy :—There must be bye-laws first. All the co-operative societies are not having the bye-laws. The bye-law must be such that these co-operative institutions can do this business and such co-operative societies have applied to the Registrar and the Registrar has recommended and the F.C.I. has given.

శ్రీ వి. రామచంద్రరావు (మేడ్చల్) :—Agencies collect చేసిన ధాన్యం వీరు ఎవరికి అమ్ముతున్నారు, ఎక్కడకు పంపుతున్నారు, ఎవరి control ఉంటుంది?

Sri A. C. Subba Reddy :—It is all State Government, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Overhead charges 10 రూపాయలు ఎక్కువ వేశారు అంటున్నారు—అది నిజమేనా ? Consumer నెత్తిన పడుతుంది గదా avoid చేయడానికి వీలు లేదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— District లో అమ్మేటప్పుడు 5 రూపాయల చిల్లర, బైటికి పోతే 7 రూపాయల చిల్లర. Yesterday afternoon I have attended a meeting, Sir. I am giving the retailers Rs.3. They are asking for Rs. 5. The F.C.I. collecting and keeping for one year.... Rs. 5 is nothing after all.

శ్రీ ఎస్. జగన్నాధం :—మంత్రిగారు తెలుగులో మాట్లాడవచ్చును.

Sri A. C. Subba Reddy :— The hon. Member knows English very well, Sir. Unfortunately he is a B.L.

శ్రీ ఎస్. జగన్నాధం :—నాకు తెలుసుననే కాదు, తెలియనివారు చాలా మంది వున్నారు,

శ్రీ సి. విఠల్ రెడ్డి :— ఈ ప్రశ్న వేసిన ఉద్దేశమేమిటంటే—ఫలానా డేట్ లోపల ఫుడ్ కార్పొరేషన్ సేకరించాలి అని వున్నది, అట్లా జరగడంలేదు. మెదక్ జిల్లాలో ఆ డేట్ లోపల సేకరించలేదు. దానివలన, ప్రొక్యూర్ మెంటుకు చాలా నష్టం జరిగింది మరొక విషయం. జిల్లా మార్కెటింగ్ సొసైటీకి కార్పొరేషన్ నుండి చెక్ యిచ్చారా ? ఎందుకంటే—రైతులు గోదాములలోకి సకాలంలో ధాన్యం తీసుకువచ్చినప్పటికీ, వారికి పైసలు సకాలంలో యివ్వలేదు. అందువలన, ఆ విషయం చెప్పండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—డిస్ట్రిక్టు కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీవారి డబ్బుతో వారు చేయాలి. వారికి డబ్బు లేకపోతే కొంత క్రెడిట్ చేయడానికి పంపుతున్నాము అంటే ఎప్పుడు చెక్కు యిచ్చారు అంటే ఎట్లా ? If they want to do it, they must have their own finances first. If they want something more they can come to their aid.

శ్రీ సి. విఠల్ రెడ్డి :—గవర్నమెంటు రెండు లక్షల రూపాయిలు యిచ్చారు, సేకరించాలని. ఆ రెండు లక్షలను సకాలంలో సేకరించలేదు. నేను అనేది అది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : — అది కోఆపరేటివ్స్ కు సంబంధించినది. వేరే ప్రశ్న వేస్తే కోఆపరేటివ్ డిపార్టుమెంటు తప్పకుండా సమాధానం యిస్తుంది. Co-operative Department will surely answer that.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— 'Unfortunately he is a B.L.' అన్నారు. మధ్యలో బి. యల్. ఎందుకండీ తీసుకువస్తారు ?

Sri A. C. Subba Reddy :— Because he is asking me to talk in Telugu.

DISTRIBUTION OF FOODGRAINS IN DROUGHT AREAS

1069—

* 2392 Q.—*Sarvasri D. Seetharamiah* (*Madanapalli*), *A. Sarveswara Rao* (*Eluru*) *and V. Suryanarayana*:—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state :

(*a*) whether the Civil Supplies Commissioner of the State attended any official meeting in Delhi convened by the Union Government, during the first week of January, 1966 · and

(*b*) if so, whether the free distribution of foodgrains to the drought affected States, including Andhra Pradesh, was discussed therein ?

*Sri A.C. Subba Reddy* :—(*a*) Yes, Sir.

(*b*) Yes, Sir.

శ్రీ డి. సీతారామయ్య:—(a) & (b) కి yes అన్నారు. వివరాలు చెబితే బాగుంటుంది. ఎంత క్వాంటిటీ డిస్ట్రిబ్యూట్ చేయాలని? ఎంత క్వాంటిటీ వస్తున్నది? ఏరేంజిమెంట్సు ఏమైనా చేశారా? ఆ వివరాలు చెబితే బాగుంటుంది. ఊరికే 'yes' అంటే అర్థమేమిటి, అర్థంకాదు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి:—కొంత యిస్తామన్నారు సెంట్రల్ గవర్నమెంటు. సెంట్రల్ గవర్నమెంటు యిస్తే-ఎట్లా డిస్ట్రిబ్యూట్ చేయాలనే విషయమై—నిన్ననే ఒక కమిటీ అందులో మన రెవిన్యూ మంత్రిగారు వున్నారు....మిల్క్ పౌడర్ ఎట్లా డిస్ట్రిబ్యూట్ చేయాలి, వీట్ ఎట్లా డిస్ట్రిబ్యూట్ చేయాలి అనే విషయాలపై నిర్ణయం చేశారు. దానిప్రకారంగా This milk powder will be distributed in villages and it will be supervised by the Samithi President, etc. With regard to wheat it will be given to Supply Collector. Supervision and all these things will be by the Zilla Parishads and Samithis.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (గూటీ):— ఎట్లా పంచాలనే విషయమై కొన్ని నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఏ కమిటీ యీ నిర్ణయాలు తీసుకున్నది; ఆ నిర్ణయాలు ఏమిటో కూడా మంత్రిగారు సెలవిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఈ విషయంలో కొన్ని స్టాటిస్టిక్స్ కావాలి అన్నారు.

Total number of districts ·

Total number of districts affected ·

Taluks affected · Total number of villages in the State affected; total number of population affected; quantity of milk powder.

అవన్నీ వరసగా యిచ్చాము. తరువాత, నాలుగణాలు తక్కువ వున్నచోట మనం శిస్తు తీసివేసినచోట వుండేవారు 20 లక్షల 8 వేల 609 మంది అని లెక్క వేశాము. ఎంత క్వాంటిటీ మిల్క్ పౌడర్ కావాలి? అంటే అది వర్కవుట్ చేయవలసి వుంటుంది. ఎంత మిల్కు పౌడర్ వచ్చింది? అంటే నిన్ననే మనకు, ఒక టెలిగ్రాం వచ్చింది. దీనిని ఎట్లా పంచాలనేదానిపై ఒక డెసిషన్ తీసుకున్నారు Expectent mothers పిల్లలకు ఎట్లా పంచాలనేది, పాపులేషను బేసిస్‌పై ఆయా జిల్లాలలో........

But now for the first phase, we have taken only 4 districts, i.e. Anantapur, Chittoor, Khammam, Nalgonda. As and when we get some more we want to include Vizag. and other districts. But unfortunately we have written to the Centre only these 4 districts and that is why we wanted to include some more districts which are badly in need of it. Next time we are including it. This way this is being distributed in these 4 districts.

*Sri T.K.R. Sarma* :–Sir, there is one point regarding N.M.R. workers The N.M.R. workers were illegally retrenched for a period of 7 days. The services of N.M.R. workers were terminated for want of work.

పేజి నం. 8 లో వర్క్‌షాపులో ఎన్. ఎం. ఆర్. వర్కర్స్ ఇల్లీగల్‌గా రిట్రెంచ్ చేయబడ్డారు అని–వారి రిజల్యూషనులో ఒక డిమాండు. 240 దినాలకంటె తక్కువగా పనిచేశారుకాబట్టి తీసేయడం నిజమేనన్నారు. కాని, 240 దినాలు కాకముందు తీసేయడం, తరువాత మళ్లా పెట్టుకోవడం ప్రారంభిస్తే ఎప్పటికీ 240 దినాలు కావడం లేదు. అట్లా లేకుండా వుండడానికి ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటి ?

(పబ్లిక్‌వర్క్సుశాఖమంత్రి) శ్రీ టి. వి. రాఘవులు :— ఎన్. ఎం. ఆర్. అనేమాటలలోనే యిదివుంది. వర్కు లేనప్పుడు వేజస్ యివ్వడానికి వీలులేదు. ఒక సంవత్సరం మొత్తంమీద 240 రోజులు పనిచేసివుంటే అటువంటివారిని రిట్రెంచ్ చేయడం లేదు. అది ఇప్పటివరకువున్న పాలసీకి సంబంధించిన వ్యవహారం.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) :— అధ్యక్షా, ఈ ప్రశ్నల గంటలో 20 ప్రశ్నలలోను 8 ప్రశ్నలు మాత్రమే అయినవి. అందులో చాల ముఖ్యమైనప్రశ్న డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌కు ఫుడ్ గ్రెయిన్స్ సప్లయిచేస్తున్నారా అనేదానినిగురించి అవకాశం రాలేదు. ఫుడ్ సప్లయిగురించి ప్రత్యేకించిపెట్టిన కాన్ఫరెన్సెస్‌లో బెజవాడలోగాని, హైదరాబాదులోగాని చేసిన తీర్మానాలు ఏమిటి? ఈ విధంగా యింపార్టెంట్ క్వశ్చన్స్‌కూడ రాకపోవడం జరుగుతోంది. కొన్నిటికి తమరు సప్లిమెంటరీస్ ఎలౌచేస్తున్నారు, కొన్నిటికి సప్లిమెంటరీస్ అడగడానికి వాయిదా వేయాలంటే వాయిదావేశారు. ఇది ఎట్లా కుదురుతుంది ? మీరు యిచ్చిన టైములో క్వశ్చన్స్ విధిగాపూర్తికావాలి. ఈవిధంగా వాయిదా వేసేటట్లయితే మిగిలిపోయిన క్వశ్చన్స్ అన్నీ వాయిదా వేయండి. వం కా సత్యనారాయణగారు అడిగిన ప్రశ్నకు మాత్రమే ఎందుకు వాయిదావేయాలి ? నా క్వశ్చనుకూడ వాయిదావేయండి. నేనుకూడ కోరుతున్నాను. ఏమైనా, యీ పద్ధతి మనం మానుకోవడం చాలమంచిది.

*Mr. Deputy Speaker*:—Unfortunately this has been happening here. Every day we have been finding that the other questions of other members are left over because we are covering the whole time of one hour for the first few questions only. We will have to sit and suggest some other method by which we will have to extend our time or reduce supplementaries. Number of members stand to ask questions saying : " This is a very important question." If I check, they say that justice has not been done.

*Sri Tenneti Viswanatham* :—This one hour limit started some 40 years ago when the strength of the Council was very small.

*Mr. Deputy Speaker* :—So his suggestion is to extend it,

*Sri Tenneti Viswanatham* :—Naturally, Sir as democracy is expending, by change of rules, we shall give more time for the questions.

*Mr. Deputy Speaker* :—If so, for discussion there will be no time.

Sri Tenneti Viswanatham :—What is this five hours sitting, Sir ? We will work seven hours a day.

*Mr. Deputy Speaker* :—In the Rules we will consider.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— టైము పెంచడం గురించి సెపరేట్‌గా ఆలోచన చేస్తే చేయండి.

*Mr. Deputy Speaker* :—Because I have been allowing him, there are other members who make suggestions. We are spending that additional time here.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అది బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఆలోచిస్తే బాగా వుంటుంది కాని, యిక్కడ ఎందుకు ? ఇక్కడే ఆలోచించడం చేస్తే వారు ఏది కాకూడదని అనుకుంటున్నారో అదే అవుతుంది. It will be a regular debate.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—On a point of order, Sir. ఇప్పుడు యిది ఏదో తేలవలసిన అవసరం వుంది........

*Mr. Deputy Speaker* :— The hon. Member has given his suggestion. I shall consult the Leaders of the Parties.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—వదలిపెట్టిన ప్రశ్నలన్నీ వాయిదా వేయించండి, వాయిదా వేయడం లేదంటే అన్నిటినీ మానేయండి.

Mr. Deputy Speaker :— I am sorry that does not arise under point of order.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—నా క్వశ్చనుకూడ వాయిదా వేయండి.

Mr. Deputy Speaker :—The hon. Members may make a request; if I feel, I shall do that also. He was not here when others asked me to postpone their questions.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడేది ఛైర్‌కే డైరెక్షన్ యిచ్చినట్లుగా వుంది. వంకా సత్యనారాయణగారికి ఎందుకు ఇచ్చారు అని వారు అనడం ఏమిటి ? నాకుకూడ కావాలని వారు అడగవచ్చు కాని అట్లా అనడం బాగాలేదు. మరొకరికి ఎందుకిచ్చారని ఛైరును క్వశ్చను చేయడం ఏమిటి?

Mr. Deputy Speaker :— He could do it. The hon. member is again entering into a discussion and debate on this. It is not any personal matter. He will try to give another explanation.

---

Questions Nos, 1070, 1074 and 1075 were postponed.

Questions Nos. 1071, 1072, 1073 and 1076–1081 and 1051 to 1061, 1167, to 1170 were not put and answered and hence included under written Answers to Questions.

## SHORT-NOTICE QUESTIONS AND ANSWERS.

### REQUISITION OF THE STOCKS.

1081-A—

S.N.Q.No. 2744.—Z.—*Sri Ramachandra Rao Deshpande (Narayankhed)*:—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state:

(*a*) whether it is a fact that the Government has issued directions to their officers of the Department in the district to compulsorily requisition of the stocks with the cultivators or producers under the Declaration and Requisitioning of Stocks Orders as the Government has already announced their policy of abolishing the procurement levy from the producers or cultivators · and

(*b*) if not, whether the Government have any proposals to do so ?

*Sri A. C. Subba Reddy:* (*a*) No, Sir.

(*b*) Does not arise.

श्री रामचन्दर राव देशपांडे। (नारायनखेड) :–अध्यक्ष महोदय। सरकार के यह एलान करने के बाद कि..........

मिस्टर डिप्टी स्पीकर :–आप अंगरेजी में प्रश्न क्यों नहीं करते।

श्री रामचन्दर राव देशपांडे :–नहीं साहब। मुझे हिन्दी मे बोलने का अधिकार है।

मिस्टर डिप्टी स्पीकर :–अगर आप इनसिस्ट करते हैं कि हिन्दी ही में कहेंगे तो मुझे ट्रांस्लेट करना पडेगा।

श्री रामचन्दर राव देशपांडे :–आप कीजिये। सरकार के यह एलान करने के बाद भी काश्तकारों के पास से धान लेवी के तौर पर नहीं लिया जायेगा कलेकटर्स और दीगर अधिकारी आरडर्स भिजवारहे हैं। इसके परिणाम यह होरहा है कि जो काश्तकार के पास से १० कुंटल या उस से अधिक वसूल किया जासकता है उनसे जबरदस्ती वसूल किया जारहा है जिससे सरकार का उद्देश्य विफल होरहा है। यह कौनसी नीति है, आप क्या कर रहे हैं ?

*Sri A.C. Subba Reddy:* I am answering in Tamil.................

( x x x x )

श्री रामचन्दर राव देशपांडे :–नहीं साहब। आप ऐसा नहीं कहसकते। टामिल की समस्या नहीं है। यह भारतीय भाषा है। आपको भी भारतीय भाषा में बोलना चाहिये। यदि आप बोल नहीं सकते तो कम से कम उसको समझने का प्रयत्न तो करें। अध्यक्ष महोदय ने भाषांतर करने का......

*Mr. Deputy Speaker:* He wants a reply as to whether the hon. Minister has sent the orders for collection or stopping of collection of

చేస్తాము అన్నారు. By notification the Government is usurping legislative power. That is a legitimate criticism of clause 7. He may say I am wrong, but my critictsm is quite legitimate. He may not agree with me, but you have used the same language which you are using with respect to Telugu under clause 3, – here in clause 7 and that you want to take by notification. Therefore the Government is usurping the power of legislation by mere notification. వారి అభిప్రాయము అది కాదని అన్నారు, Language మార్చండి. 7వ క్లాజు విషయమై ఏమైన ముఖ్యమంత్రిగారు చెబుతారా అని అడిగాను. అనవసరమైన వాదము. Official language తెలుగు కావాలని అన్నప్పుడు లేనిపోని వాదనలు దేనికి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ఇప్పుడు clear అయినది కదా ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—భాష మార్చాలి, లేకపోతే ఎట్లా ? తెలుగును ఏ purpose కి అయితే use చేస్తామని క్లాజు (3) లో అన్నారో క్లాజు (7) క్రిందకూడ ఉర్దూను కాని మిగిలిన భాషలను గాని అదే purpose ఇందులో mention చేశారు. అది notification వల్ల చేయవలసిన పనికాదని రాజగోపాల నాయుడుగారు చెప్పడము జరిగింది. వారి legislative power Art. 345 క్రింద క్లాజు (2) లో exhaust అయిపోయినది కావలసివస్తే ఉర్దూని official language క్రింద చేస్తే నేను ఏమీ controversy raise చేయను. ఎన్ని official languages పెట్టినప్పటికి సంతోషమే. అది మొదటి క్లాజులోనే వేయాలి. The following shall be official languges అని చక్కని రాజమార్గము వదిలిపెట్టి 7వ క్లాజునుంచి by notification for such official purposes of the State and for such periods అని వ్రాయడము న్యాయము కాదు. అది controversy కి దారి తీసినది. దానికి అమెండుమెంట్సు ఇచ్చాము. మిగిలిన minority languages కి ఏమిభంగము కాదని explanation తెలపవలసినదని అమెండు మెంటు ఇచ్చాము. మిగిలిన మైనారిటీ లాంగ్వేజెస్ అన్నాను, పేర్లు చెప్పా లంటే అందులో ప్రత్యేకముగా ఉర్దూ, మరాటీ, తమిళము, కన్నడము, ఒరియా అని కలప వచ్చును. అందరూ ఒకటే అయినపుడు భాషలో భేదం ఎందుకు రావాలి అని మనవి చేస్తున్నాను. పబ్లిక్ తో చాల controversy కి కారణమయినది. ముఖ్యమంత్రిగారి అభిప్రాయము, నేను చెప్పినది ఒకటి లాగే కన్పిస్తోంది. అందువల్ల ఆభాష మార్చేదానికి ఏర్పాటుచేయాలని కోరు తున్నాను.

శ్రీ వి. రామచంద్రరావు :—అధ్యక్షా, ఇది Language Bill అనాలో Official Language Bill అనాలో తెలియదు. ఎందు కంటే Official Language Bill అంటే అట్లా ఏ శబ్దము ఉపయోగించ లేదని మంత్రిగారు అన్నారు. దీనిని ఏమి అనాలో తెలియదు. తెలుగును official language గా చేస్తున్నారు. చాల సంతోషము. అంతవరకు మాత్రము ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను కష్టం శ్రీ రామమూర్తిగారు ఏమి అన్నారంటే he arrogated to himself. I

should not use the word "arrogated" the role of an adviser to me ''మీరు ఏదో inflamatory గా మాట్లాడు తున్నారని చెప్పడము బాగుండదు Sentiments ని rouse చేసే విధంగా వుండకూడదు" అని చెప్పినట్లుగా వుంది కాని అదికాదు. మేముచెప్పినది ఏమంటే గవర్నమెంటు యొక్క action అట్లా వుంది అనేది, క్లాజు 7 ఎట్లావుంది అంటే దీనివల్ల discrimination జరిగింది ఇతర భాషలపట్ల. కాబట్టి తప్పకుండా Sentiments rouse అవుతున్నవనే మాట చెప్పాను. నేను స్వంతముగా ప్రజలలో ఒక విధమైన ఉద్రిక్తత కల్పించే పరిస్థితులను విషమింప చేసేందుకు ప్రయత్నము చేస్తున్నట్లు picturise చేసినట్లు అయితే అదితప్పు అని విజ్ఞప్తి చేస్తున్నాను. నా అభిప్రాయము కేవలము ఒక్కటే, ఈ క్లాజు 7 discriminatory గా వుంది. దుష్పరిణామాలకు దారి తీస్తుందని స్పష్టము చేయదలిచాను. ముఖ్యమంత్రిగారు ఈబిల్లు ప్రవేశ పెట్టక పూర్వము, వావిలాల గోపాలకృష్ణయ్య గారి బిల్లు సెలెక్టు కమిటీకి refer అయి అక్కడ చర్చలు జరుగుతున్న సమయాన వారితో మాట్లాడే అవకాశము ఏర్పడినది. వారు ఏమి అన్నారు అంటే నేను non- commital గా వున్నాను. Commit చేసుకోలేదు. సెలక్టు కమిటీ మెంబర్సు ఒకవేళ majority opinion express చేస్తే ఆ majority opinion ని పాటిస్తాను అని స్పష్టముగా తెలియ చేశారు. I do not know what he will say now, ఆనాడు చెప్పినది అది. safeguards linguistic minorities కి వుండాలని majority of the Select Committee members స్పష్టముగా చెప్పారు. అంతకంటే విశేష ప్రతిపత్తి ఉర్దూకు ఇవ్వాలని ఎవ్వరూ చెప్పలేదు. ఆ మాట వారు అంగీకరిస్తారేమో! సెలక్టుకమిటీ రిపోర్టు మనముందు వుంచబడినది అది చదివిన తరువాత స్పష్టముగా తేటపడుతుంది. ఈ House లో 301 సభ్యులున్నారు ఈ సెషనులో అటెన్డెన్సు 100, 140 కి మించిలేదు. దీనిలో 138 మంది మెంబర్సు తమ అభిప్రాయాన్ని స్పష్టముగా వ్యక్తముచేశారు. "మాకు తెలుగు అధికార భాషగా కావాలి. తెలుగును అధికార భాషగాచేయదలచినందులకు మిమ్ములను అభినందిస్తున్నాము. తెలుగుతోపాటు official status గాక ఇతర linguistic minorities కి ఏమైన safe guards ఇవ్వదలచుకొంటే ఇవ్వండి. దీనిలో discrimination చూపించ వద్దు'' అని స్పష్టముగా తెలియచేశారు. 138 మెంబర్సులో సుమారు 100 మంది కాంగ్రెసువారే వుంటారని చెప్పడానికి సాహసిస్తున్నాను. నా దగ్గర ఆ లెటరు వుంది. ముఖ్యమంత్రిగారికి ఆ లెటరు ఇవ్వడము జరిగింది. తెలుగు అధికార భాషగా కావాలి. Linguistic minortics కి sefeguards as guranted under the constitution ద్వార కాలి. Discrimi atory attitude వుండకూడదు అని తెలియచేయబడినది. ఈ House majority opinion ఇలావున్నప్పుడు దానిని తిరస్కరించి, ధిక్కరించి ఉర్దూకు ఒక స్పెషల్ ప్రతి పత్తిని ప్రభుత్వమువారు ఇవ్వదలిచారు. ఉర్దూకు special status ఇవ్వడానికి మేము వ్యతిరేకించము కాని ఆ status ఇతర భాష లకుకూడ ఇవ్వాలని చెబుతున్నాము. ముఖ్యమంత్రిగారితో మాట్లాడినపుడు మహారాష్ట్ర వారి తరపు నుంచి erstwhile Hyderabad state లో ప్రధాన

పాత్రనిర్వహించిన శ్రీధరనాయుడుగారు వచ్చారు. ముఖ్యమంత్రితో వారు చర్చచేశారు. "ఉర్దూకు ఏ status ఇచ్చారో ఇతర భాషలకుకూడ అదే status ఇచ్చే దానికి ఎందుకు సంకోచిస్తున్నారు" అని అడిగారు అప్పుడు మేము languages అని శబ్దము ఉపయోగించాము కదా దాని యొక్క అర్థము అదే అని వారు స్పష్టపరచదలంచారు. Other language కు అర్థం అదే అయితే మీరు బిల్లులో ఎందుకు ప్రవేశ పెట్ట కూడదు అని అంటే ముఖ్యమంత్రిగారు Urdu has historical importance అని అన్నారు. Urdu కు ఆ historical importance ఏమిటో మాకు అర్థం కాలేదు. Our experience is and its historic significance is that it has been a language of oppression. అంతకంటే యింకేమీ significance లేదు. Urdu language as such we do not want to oppose. Language ఒక శాస్త్రం. దానిని సద్వినియోగపర్చవచ్చు, దుర్వినియోగపర్చవచ్చు. కాని ఉర్దూ లాంగ్వేజ్ దుర్వినియోగం చేయబడింది. మా అనుభవం ఏమిటంటే it has been till now a language of oppression. అలాంటి పరిస్థితి పూర్వపు హైద్రాబాదు స్టేటులో వున్న వారందరూ మహారాష్ట్రులు, కన్నడులు, హిందీ భాషావాదులు, ఒరియాలు, ఇతర లింగ్విస్టిక్ మైనారిటీస్ మీరేపో గ్యారెంటీస్ ఇస్తామన్నారు. Safegaurds ఇస్తామన్నారు. ఆ safegaurd, బిల్లులో ఎందుకు provide చేయకూడదని అడిగి నప్పుడు బిల్లులో ప్రవేశపెట్టము అంటే I am unable to understand. Urdu demand దానికి సృష్టిభూమి. దానివెనుక వుండే వాదాన్ని చర్చించి చూస్తే మనకు స్పష్టంగాకనపడేది కేవలం ఉర్దూకొరకే కాదు ఈ ఆందోళన, ఈ ఉద్రిక్తత. ఉర్దూవెనుక venomous communal propaganda జరుగుతున్నదని నేను ముఖ్య మంత్రిగారికి తెలియజేశాను. హైద్రాబాదు సిటీలోను, యితరత్రా జరిగిన స్పీచెస్‌లో కొన్ని ఎక్స్‌ట్రాక్ట్‌కూడా యిచ్చాను. ఆ స్పీచెస్‌లో ఏమి వుందంటే మేము official language గా ఉర్దూను కోరుతున్నాము అని వారి డిమాండులో సమగ్రంగా ఏది కోరారో అది ఈ బిల్లుద్వారా ఇవ్వబడిందని స్పష్టపడుతున్నది. కమ్యూనల్ ముస్లిమ్స్ కోరింది, మజ్‌లీస్ కోరింది మీరు ఒప్పుకొన్నదని స్పష్టంగా తెలుస్తున్నది. వారు official language కావాలన్నారు. Please refer to clause 3. The State Government may from time to time by notification in the Andhra Pradesh Gazette direct that the Telugu Language shall be used for such official purposes of the State etc. ect.. , క్లాజు 7 చూస్తే అదేభాష ఉపయోగించారు. Clause 7 లో — direct the use of urdu or any other laguage or languages in addition to the Telugu Language for such official purposes of the State ....అని వుంది. Clause 7 లో ఉప యోగించిన భాషకు, clause 3 లో ఉపయోగించిన భాషకు ఏమి తేడా వుందని అడుగుతున్నాను. Clause 3 ద్వారా తెలుగును official language గా చేయ దలచినామంటే clause 7 ద్వారా ఉర్దూను offic al language గా చేయదలచు కొన్నారు. This is unconstitutional అంతేగాక లింగ్విస్టిక్ మైనారిటీస్ కమిషన్ ఏ రిపోర్టు ప్రవేశపెట్టిందో దానికికూడా వ్యతిరేకం. వారి రిపోర్టులో ఏమన్నారంటే ఒక స్టేటు యూనిలింగ్వల్ స్టేటు కావాలంటే కేవలం ఒక

language కి మెజారిటీకి ప్రాధాన్యం వుండాలన్నారు. తెలుగుకు 70, 80 % మెజారిటి వుంది. ఇతర భాషావాదులు లింగ్విస్టిక్ మైనారిటీస్ 30 % ఉన్నారు. వారికి న్యూమరికల్ స్ట్రెంగ్త్ లేనప్పుడు సేఫ్ గార్డ్ ఇవ్వటం మంచిదే. తప్పకుండా ఇవ్వవలసిందే. కాని డిస్క్రిమినేటరీ యాటిట్యూడ్ చూపించకూడదని మనవి చేస్తున్నాను. ఈ డిస్క్రిమినేటరి యాటిట్యూడ్ చూపించటంవల్ల ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడవచ్చు. నిన్ననే చూశారు. 20, 25 స్కూల్స్ స్పాంటేనియస్‌గా సమ్మెచేశారు. స్కూల్స్ వదిలి కొంతమంది ఎసెంబ్లీవరకు వచ్చారు. రేపు పొద్దున యింకా ఏమైనా కావచ్చు. అటువంటి పరిస్థితి కలుగటానికి మీరు ఎందుకు అవకాశం యిస్తారు. పరిస్థితిని ఒక్కసారి విషమింపచేయటం తద్వారా దుష్పరిణామాలు కల్గటం, తరువాత ఎలుగెత్తి ఏడ్చే పరిస్థితులు ఎందుకు కలుగ చేసుకోవటం? మన ప్రభుత్వంయొక్క 18 సంవత్సరాల చరిత్ర ఇదేకదా! ఇప్పుడుకూడా అదే చేయదలచుకొన్నారా? చేయవద్దని విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Sri Ramachandra Rao Deshpande) Spoke in Marathi.

x x x

(Mr. Deputy Speaker also spoke in Marathi.)

x x x

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మీరేమి మాట్లాడుతున్నారో మాకు అర్థంకావటంలేదు అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—నేను మహారాష్ట్ర భాషలో మాట్లాడుతున్నాను. మహారాష్ట్ర భాషకు సంరక్షణ వున్నదా? ఆంధ్ర రాష్ట్రంలో ఇంత గౌరవం వుందికదా అని వారంటే ఎవరు ఏ భాషలోనైనా మాట్లాడవచ్చు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఏమీ చిక్కులు లేవని నేను చెప్పాను. వారు మహారాష్ట్ర భాషలో చెప్పారు. నేను అదే భాషలో చెప్పాను. ఇదే దాని అనువాదం.

श्री रामचन्दर राव देशपांड :–अध्यक्ष महोदय। मैं हिन्दी ही में कहता हूं जैसा कि मैं हमेशा कहता आया हूं ताकि सब लोग समझ सकें। मैं अधिक नहीं कहूंगा लेकिन यह एक महत्व का विधेयक है इस लिये बोल रहा हूं।

यह जो विधेयक आया हुआ है मैं उसका स्वागत करता हूं लेकिन इस रूप में नहीं जिस रूप में यह आया है। इसमें धारा ७ न होती तो मुझे कहने की आवश्यकता भी न होती। लेकिन चूंकि इसमें एक विवादास्पद धारा ७ आगई है इसलिये मैं कहने पर विवश हूं और मुझे कहना आवश्यक होजाता है। यह धारा क्यों आओ कैसे आओ समझ में नहीं आता। श्री वाविलाला गोपाला कृष्णय्या जी का जो प्राइवेट बिल आया था उसकी रिपोर्ट हमारे सामने रखी गई है। इसके चेरमेन जो मुख्य मंत्री भी हैं उन्होंने जो आश्वासन दिये थे उसमें और आज उनकी या सरकार की मनोवृत्ति में जो परिवर्तन हुआ है मैं उसकी ओर आपका

ध्यान आकर्षित करना आवश्यक समझता हूं और जो विवाद खड़ा हुआ है और भाषिक अल्पसंख्यक वर्ग के मन में जो भय है कि हमारी भाषाओं का संरक्षण होगा या नहीं यह क्यों पैदा होगया है। इसका केवल एक ही कारण है वह मैं अर्ज करता हूं। रिपोर्ट में बताया गया है कि २७ जनवरी १९६६ को सेलेक्ट कमेटी के चेरमन श्री ब्रह्मानन्द रेड्डी ने जो कहा था मैं उसकी ओर आपका ध्यान आकर्षित करना चाहता हूं।

The Chairman suggested that the Bill may be drafted on the lines of the Madras Act. The Committee agreed to re-draft the Bill on the lines of the Madras Act . . . .

मदरास एक्ट में क्या है और यहां यह किस रूप में आया है यदि इसको देखने का प्रयत्न किया जाये तो मैं कहूंगा कि क्लाज ७ जैसी विवादास्पद धारा मदरास एक्ट म है ही नहीं। इसमें क्या तबदीली हुई मेरी समझ में नहीं आता। और न यह बात अल्पसंख्य भाषा भाषियों के समझ में आती है। और फिर पृष्ठ ७, ८ पर बताया गया है कि ९ मार्च की मीटिंग में मुख्य-मंत्रीजी ने कहा था कि :

The Chairman made it clear that the Bill before them was the Official Language Bill and not Official Languages Bill. As such it could deal only with Telugu which alone was going to be the official language of the State and not Urdu. However he expressed that the Government had no objection to move a resolution in the House though it was not at all necessary.

उन्होंने यह कहा था कि उर्दु को स्थान देना भी हो तो एक रेजोल्युशन द्वारा किया जासकता है और वह गवर्नमेंट करेगी भी नहीं और न करने की आवश्यकता है। यह स्पष्ट कहा गया था। इसके बाद पृष्ठ ९ पर कहा गया है :

The Chairman finally stated that so far as Government was concerned they were non-committal. He reiterated they had no committed opinion and that they would be guided by their opinions.

उन्होंने प्रवर समिति के सदस्योंसे वादा किया था कि हम तो करना नहीं चाहते। और अगर करे भी तो आपके जो विचार होंगे उनको सामने रखते हुअे निर्णय लिया जायेगा। प्रवर समिति के सदस्यों को यह केटिगारिकल आश्वासन दिया गया है। फिर उसके बाद यह आखरी बात देखने की है। पृष्ठ १२ पर बताया गया है कि १५ मार्च १९६६ की मीटिंग म उन्होंने कहा था कि :

The Chairman stated that he was not anxious to shut out any opinion in the light of which the Government also have to formulate their opinion.

उन्होंने यह कहा है कि हम अैसा नहीं करना चाहते कि बाहेर से जो ओपीनियन आयेंगे उन पर विचार नहीं करेंगे। हम उसपर विचार करेंगे।

'We will be guided by'

मैं एक और साइटेशन पृष्ठ १२ से देना चाहता हूं जिसमें यह बताया गया है कि यदि आप अैसा करेंगे भी तो उसकी क्या परिस्थिति होगी। श्री ब्रह्मानन्द रेड्डीजी ने जो आश्वासन दिया था वह कहां गया मेरी समझ में नहीं आता :

Sri B. Srirama Murthy said that the Bill may have to be published for eliciting public opinion. Sri P. Rajagopal Naidu supporting Sri Srirama Murthy said that only persons representing one particular language were given opportunity to be heard. He said there were people of minority languages who did not get any opportunity to represent.

जब आप भाषिक अल्प संख्यकों के एक ही वर्ग को कहने का अवसर देते हैं दूसरे वर्गों को इसका अवसर नहीं दिया जाता और फिर आप यह कहते हैं कि उनका विचार लिया जायेगा आप उन लोगों का विचार लेना नहीं चाहते विचार आने का अवसर ही नहीं देते तो वे अपने विचार कैसे आपके सामने रखेंगे कब रखेंगे यह कैसे होगा मेरी समझ में नहीं आता। मैं यह इस लिये कहरहा हूं कि जब कन्नड भाषा भाषियों का एक प्रतिनधित्व मुख्यमंत्रीजी से मिलने के लिये आया था जब हिन्दी भाषा भाषियों का प्रतिनधित्व आया था और विशेषत: मराठी भाषा भाषियों का प्रतिनधित्व आपसे बात करने के लिये आया था तो श्री ब्रह्मानन्द रेड्डी जी ने जिस मनोवृत्ति के साथ उनसे बात करने से इनकार किया वह हमारे सामने है। यह सदभाग्य या योगायोग की बात है कि वह बाहेर आगये थे। इसी अवसर को लेकर उन लोगों ने बात की। लेकिन आपतो उनको बात करने का अवसर भी देने के लिये तैयार नहीं थे। मैं पूछता हूं कि क्या आपने उनको समय दिया था। आप तो उनको सुनने के लिये भी तैयार नहीं थे। आपने उनसे कह दिया कि हमने निर्णय ले लिया है। उर्दु भाषा रहेगी। दूसरी भाषाओं को हम "other languages" कहेंगे। हम उनका नाम एक्ट में नहीं लेंगे। यह समझ में नहीं आता। जब कन्नड भाषा भाषियों का रिप्रेजेनटेशन आया था तो आपका उनसे बात न करने और मुं फेर कर निकलकर आना और फिर यह कहना कि : we are not going to shut out any opinion यह कहां तक विरोधात्मक बात है समझ में आरही है·

*Mr. Deputy Speaker :* It is your privilege. I should not interrupt you at this stage. I did not translate anything. But I think, if you want to help those, with what intention they came to this place• It is your privilege and you can do it.

*Sri Ramachandra Rao Deshpande :*— That is all right. Because he has said categorically that we are not going to shut out any opinion and we will be guided by it . . . That is what I made reference otherwise there was no occasion for me to do it.

मिस्टर डिप्टी स्पीकर :–आप ने कहा कि "मूं फेर कर चले गये" यह..............

श्री रामचन्दर राव देशपांडे :—जी हां मैं दोबारा कहरहा हूं मैं वहां उपस्थित था उन्होंने मराठी का प्रतिनधित्व करने वालों से दो बातें कीं लेकिन कन्नड वालों से तो उन्होंने बात भी नहीं की। वे विवश होकर सम्माननीय ला मंत्रीजी के पास अपना रीप्रेजनटेशन देकर चले गये। मैं स्वयं वहां था।

इसके बाद बिल के मेरिट्स के संबन्ध से मुझे कुछ कहना है। आप घडी की ओर देख रहे हैं और मैं परेशान हूं कि अपने विचार को कैसे रखूंगा क्योंकि यह एक विवादास्पद बिल आया है और आप चाहते हैं कि मिनट भर में इसपर रबर स्टाम्प लगाकर इसको एक्ट बनादें यह असंभव है। जरा घडी की ओर मत देखिये मेरी ओर देखिये।

मिस्टर डिप्टी स्पीकर :—५ मिनट के बाद मैं घडी की ओर देखूंगा।

श्री रामचन्दर राव देशपांडे :—हमपर अैसा अन्याय मत कीजिये। मैं हर समय यह कहता आया हूं कि यह बिल (unconstitutional) है और आप इसको सुनने के लिये तैयार नहीं है। गवर्नमेंट कहती है कि हमारे ला डिपार्टमेंट ने इसको देख लिया है और आप ने रूलिंग भी दी है इसलिये मझे कुछ कहना नहीं है। कल जब यह बिल एक्ट बनाजायेगा तो जैसा कि एक सदस्य ने कहा यदि यह एक्ट हाइकोर्ट में चलेजाये तो क्या होगा। वहां जाने के बाद जो भाग्य में है होगा। मगर विचार कीजिये कि यदि वहां यह एक्ट अवैध करार दिया जाये तो क्या होगा कि हममें इतनी क्षमता नहीं है कि हम कोअी अच्छा कानून बना सके। यह अच्छी बात नहीं है। जब हम आप से यह कहरहे हैं कि इस बिल में यह यह खामियां हैं तो आप उसपर भी सोचने के लिये तैयार नहीं। खर आपको मेजारिटी हासिल है। जो चाहे करसकते हैं। लेकिन मैं इस बिल के अवैध होने के बारे में तीन पाइंट्स आपके सामने रखना चाहता हूं। धारा ३४७ में एक बात कही गई है। आप specified period के लिये नोटिफिकेशन करेंगे। उर्दु वाले यह चाहते हैं कि उनको स्थान मिले तो क्या आप नोटिफिकेशन के द्वारा यह डिकलेर करेंगे कि उर्दु को ५ साल के लिये रिकगनीशन रहेगा या १० साल के लिये रहेगा। और क्या इस मुद्दत के बाद वह रिकगनीशन खत्म होजायेगा। यदि अैसा हो तो मैं कहूंगा कि धारा ३४७ की spirit खत्म होजाती है। यह unconstitutional नहीं है तो और क्या है। इसपर विचार कीजिये। यह कहा जासकता है कि ३४५ है। लेकिन ३४५ में क्या कहा गया है। यही कि एक्ट पूरे स्टेट के लिये बनाना चाहिये। यदि अलग अलग पोरशंस के लिये बनाया जाता है तो ३४५ अपनी जगह नहीं रहता। इसपर भी ध्यान देने की आवश्यकता है। आपने रूलिंग भी दी है। ला डिपार्टमेंट ने अपना नोट भी दिया है जिसकी बिना पर हमको जवाब भी मिल गया। ३४७ के तहत आपको अैसे लेजिसलेशन का पावर है या नहीं इस समस्या में जाकर मैं अपना समय नष्ट करना नहीं चाहता। आप इसपर विचार करें या न करें आपकी मरजी। लेकिन मैं यह कहूंगा कि कम से कम आप तो अपने नजदीक satisfy होजाये कि आप अैसा करसकते हैं लेकिन आप यह भी नहीं चाहते। मैं माइनारिटी कमिशनर की रिपोर्ट से आपको बतलाना चाहता हूं कि substantial portion का मतलब ३०% संख्या है ६% नहीं। यदि आप इसपर विचार न करें तो यह अवैधानिक होजाता है।

एक और बात मैं यह बतलाना चाहता हूं कि धारा ७ की भाषा very loosly worded है यहां से वहां तक superfluous words इसमें भरे हुवे हैं। मेरी समझ में नहीं आता कि आखिर ला डिपार्टमेंट ने इसपर क्या विचार किया है। उन्होंने इसकी जांच की भी है नहीं क्योंकि . . .

one of the canons of interpretations of statutes is that the legislature cannot use superfluous language.

लेकिन यहां देखने से पता चलता है कि इसमें कई गैरजरूरी शब्द आगये है इसकी ओर ध्यान देने की आवश्यकता है

"In the interest of persons speaking such language or languages"

वास्तविकता को दृष्टि में रखते हुवे और संविधान के अनुसार इसपर विचार करना चाहिये कि आपने इसमें क्या शब्द इस्तेमाल किये हैं। आप कहेंगे कि यह शब्द रखने से कोओी हर्ज नहीं है। लेकिन हर्ज यही है कि हम शब्दों को गैर जरूरी तौर पर इस्तेमाल नहीं करसकते। आप official purposes के लिये बिल बना रहे हैं। और यह भी कहते हैं कि उर्दु को official purposes के लिये इस्तेमाल नहीं करेंगे। दफ्तरी कारोबार तो तेलगू में होगा। लेकिन उर्दु या दूसरी अल्पसंख्यक भाषा का उपयोग जगह के लेहाज से होगा वहां लोग अपनी दरख्वास्ते अपने ग्रीवेन्सेज अपनी भाषा में देसकेंगे। इसी हद तक है। तो यहां official का शब्द superfluous होजाता है। यदि आप यहां केवल purposes रखते तो वह काफी था।

इसके बाद इसमें for such period कहा गया है। यह भी गैरजरूरी है। अवैधानिक है। इसको भी निकलजाना चाहिये।

यह कहा जाता है कि इस क्लाज में other languages रखा गया है इससे आपकी भाषा का संरक्षण होजाता है। संविधान में भाषिक अल्पसंख्यांक वर्गों को जो ग्यारेन्टी दी गई है वह धारायें २६, ३०, ३५०, ३५० ए, ३५० बी, ३४५, ३४७ हैं। इतनी तमाम चीजें हैं। मैं पूछता हूं कि अंग्रेजी भाषा में क्या "other languages" का शब्द इतना संकुचित है कि उसमें उर्दु का शब्द समाविष्ट नहीं होसकता। जब इसमें बाकी तमाम भाषायें आसकती हैं तो यह उर्दु का शब्द क्यों नहीं आसकता यह सोचने की बात है.............

(at this stage the Bell rang)

I must be given an opportunity to speak for five more minutes, Sir. मुझे जरा संख्यायें बतलाने दीजिये क्योंकि इसकी आवश्यकता है। आंध्र प्रदेश की जनसंख्या ३५६ लाख है। इसमें उर्दु बोलने वाले ३५ लाख यानी ६.८३%हैं। मराठी बोलने वाले २.७७ लाख यानी.८७%हैं। कन्नड वाले ३.८२ लाख यानी १.३२%हैं। हिन्दी बोलने वाले १.३६

लाख यानी.४०%हैं। उरिया वाले १.८९ लाख यानी.५२%हैं। यह सब भाषाअें होने पर भी जब उनका उल्लेख तक नहीं आता है तो एक छोटी सी बात मेरे ध्यान में आअी जैसे कि एक नौवधु अपने भर्ता का नाम लेने से शरमाती है इसी तरह यहां इन तमाम भाषाओं का नाम तक नहीं लिया गया और other languages कह दिया गया। इसकी बजाये यहाँ कन्नड मराठी तामिल उरिया का नाम क्यों नहीं लिया गया। इसके लिये शर्म क्यों आअी यदि आप other languages की बजाये इन भाषाओं का नाम भी रख देते तो इन भाषा भाषियों के संतोश होजाता और उनके मन में भय नहीं रहता। आप कहदेंगे कि हम उनको आश्वासन देते हैं। ठीक है। लेकिन हमारा अनुभव बतलाता है कि अैसा ही जी ओ निकला था। उसमें बताया गया था कि कुछ विभागों में कोर्ट लैंग्वेज क्या रहेगी। उसका अनुभव हमारे सामने है इसी लिये हमारी शंका बढती जारही है। इस जी ओ में बताया गया था कि हैदराबाद जिले में कोर्ट की भाषा उर्दु रहेगी। मैं पूछना चाहता हूं कि हैदराबाद जिले में या सिटी में क्या और दूसरी भाषाअें नहीं बोली जाती हैं। उनको क्यों मेनशन नहीं किया गया। इस प्रकार महबूबनगर के लिये भी केवल उर्दु का उल्लेख किया गया। वहां के कन्नड बोलने वालों का क्या हाल होगा। मेदक के लिये उर्दु और कन्नड को रखा गया। मैं पूछता हूं मेरी कांस्टिटुवेंसी नारायनखेड में ३० ग्रामों में मराठी बोली जाती है। उनका क्या हाल होगा इसके बाद निजामाबाद में केवल उर्दु को रखा गया। वहां मदनूर अैसा ताल्लुका है जहां सब के सब मराठी बोलने वाले हैं। उनका कोअी उल्लेख नहीं है। हमारा जो अनुभव है उस से यह भय है कि यह आश्वासन आश्वासन रहेगा या नहीं। हमारी शंका और दृढ होती जारही है..........

मिस्टर डिप्टी स्पीकर :—आदिलाबाद के लिये क्या किया गया है वह भी बतलादीजिये।

श्री रामचन्दर राव देशपांडे :—वह भी बतलाता हूं। एक जगह आपने देने की आवश्यकता देखी और दिया। इसका यह अर्थ नहीं कि दीगर जगहों पर जहां देने की आवश्यकता है आपने दे दियी है। इसी लिये हमारी शंका दृढ होती जारही है। कल आप करेंगे या नहीं इसका भय लगने से ही मैं कह रहा हूं कि आज ही इसको करदेना चाहिये।

स्कूलसके बारे में आपने क्या प्रोटेक्शन दिया है। हमारे पास Linguist'c Minorities Commissionकी रिपोर्टर्स हैं उनमें कहा गया है कि भाषा की दृष्टि से अल्पसंख्यांक वर्ग के लिये आप स्कूल्स रखेंगे। लेकिन क्या आपने रखा है। आप कहेंगे कि आदिलाबाद में नारायनपेट में मराठी स्कूल्स हैं। मैं पूछता हूं क्या वहां अध्यापक हैं क्या वहां ट्रेंड अध्यापक हैं। नहीं। आपने उनकी ट्रेंनिग की व्यवस्था को खतम कर दिया। ट्रेंनिग स्कूल और ट्रेंनिग कालेज जो मदहोल में था वह खतम होगया। अब आपको ट्रेंड टीचर्स कहांसे मिलेंगे। आपने मुझे समय कम दिया है और कहना बहुत है आप यह विवादास्पद बिल लाये हैं। यह इस बिल के लाने का समय ही नहीं था। आपने ला लिया कम से कम इसपर हमारे पूरे पूरे विचार रखनेके लिये समय तो एक्सटेंड करदीजिये। यह एक विवादास्पद विषय है। यदि हम इसपर अपने पूरे पूरे विचार सभा के सामने न रख सकें तो यह सारी जनता और विशेषकर भाषिक अल्पसंख्यांक

वर्ग के साथ अन्याय होगा। और मैं अैसी फेहरिस्त में अपना नाम लिखाना ठीक नहीं समझता इस लिये हमको कमसे कम पूरी तरह बोलने का अधिकार तो देना चाहिये। इसके लिये आप जरा समय को एक्सटेंड करें तो अच्छा होगा।

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ (సామర్లకోట) :—అధ్యక్షా, యీ అధికార భాషాబిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఎందుచేతనంటే యీ రోజున మూడు కోట్ల ఆంధ్రులు యీ బిల్లు పరిరక్షింపబడిందని సంతోషిస్తున్నారు. ఏ ప్రాతిపదికమీద యీ రాష్ట్రం ఏర్పడిందో ఆ ప్రాతిపదిక యీ రోజు పూర్తయిందని మూడుకోట్ల ఆంధ్రులు వారితోపాటు యీ రాష్ట్రంలోని అల్ప సంఖ్యాకులు కూడా సంతోషంగావున్నారు. ఈ బిల్లు ప్రవేశపెట్టినపుడు తర్జన భర్జనలు జరిగాయి. రాజ్యాంగ చట్టం గురించి కొన్ని విషయాలు జరిగాయి. ఆ రాజ్యాంగ చట్టం ప్రకారం మనకు భారత దేశంలో 14 మాతృభాషలు 8 వ schedule లో వున్నాయి. ఈ రోజున తర్జన భర్జనలుచూస్తే 63 అందోళన జ్ఞాపకంవచ్చింది. Official language bill Central Act లో హిందీ దేవనాగరి లిపి ఒక్కటే వుండాలని వారు చేశారు. 1965 సం॥ తరువాత దేశంలో English వుండడానికి వీలులేదని సర్వ విధాల ప్రయత్నించాం. 63లో హిందీ speaking యిటు అటు non Hindi speaking people ఎంతో అందోళన జరిపారు. ఒక విధమైన compromise కు వచ్చి English ను continue చేయాలని అనుకున్నాం. భారతదేశంలోని 14 మాతృ భాషల్లో ఒకటైన వుర్దూకు language వరుసను వుపయోగించి దానిని హీనపరచ డానికి ప్రయత్నిస్తున్నారు గాని యింగ్లీషు భాషను వాడుకుంటూ వుంచుకోగల్గు తున్నాం అంటే భారతదేశంలోనున్న సుహృద్భావం చూపెడుతున్నది. ఇంగ్లీషు భాషను వుపయోగించుకుంటూ భారతదేశంలోనే పుట్టిన వుర్దూను ఎందుకు వ్యతి రేకిస్తున్నారు. Language of oppression యెందుకంటున్నారంటే వుద్రేకాలు పుట్టించడానికి అవకాశాలుంటాయి కాబట్టి నేను వారికి హృదయపూర్వకంగా మనవిచేసేదేమంటే—

శ్రీ వి. రామచంద్రరావు :—నేను చెప్పిందివారు అర్థంచేసుకోలేదు. Historical signifincace వుంది అంటే దానికి significance యివ్వం. దానికేమీ లేదు అన్నానుకాని వుర్దూభాష ఒకటి అని స్పష్టంగాచెప్పాను. దానికి safe guards కావాలి. In fact I am one of those who are advocating that Urdu should be given safeguards. Urdu is the language which is not debarred. It is not as though I am saying anything against Urdu. What I said was if it has any historical background, it has the historical background.

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ :—ఏదైనప్పటికీ వందేమాతరంగారి పదాలు అంగీకరించలేను. అల్పసంఖ్యాకులకు ఎంతప్రేమ చూపిస్తున్నారో ఆ ప్రేమకు వ్యతిరేక పరిణామాలు మాత్రం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నారని మనవిచేస్తున్నాను. అలాంటిది పొరపాటని మనవి చేస్తున్నాను. అలాచేయడంలో ప్రభుత్వం కల్పించిన హక్కులు, రక్షణలు కొన్ని

వున్నాయి. G.O. లో orders వున్నాయి. అధికారభాషకు సమాన ప్రతిపత్తి యిస్తున్నామని మొరపెట్టడంవల్ల 7th clause లో పెట్టారు. అది protection clause కాని ఉర్దూకు రెండవ భాషగా official status యిస్తున్నారని కాదు. ఆంధ్రదేశంలో 10 % Muslims కాబట్టి వుర్దూకు రక్షణయివ్వమని కోరుతున్నాం. అంతమాత్రాన మరాఠీ, కన్నడ భాషలను తృణీకరిస్తున్నారని కాదు. కావాలంటే ప్రభుత్వం ఆ Clause పెట్టిన పక్షంలో నాకు అభ్యంతరం లేదు. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగావున్నప్పుడు కొన్ని facilities యిచ్చారు. అలాగే బ్రహ్మానంద రెడ్డిగారు assurances యిచ్చారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడక పూర్వం హైదరాబాదులో వుర్దూ State Language గా వుంది. 35 లక్షల మందే మాట్లాడేవారనుకోకూడదు. అధిక సంఖ్యాకులైన హిందూ సోదరులుకూడా తెలంగాణాలో Kurnool Rayalseema జిల్లాలలో వుర్దూ భాషతో సంబంధం కలిగినవారున్నారు. ఈ బిల్లు శ్లాఘనీయం, అభినందనీయమని మనవిచేస్తున్నాను. 14 మాతృభాషల్లో ఒకభాష గురించి 7th clause లో పెట్టారు కాబట్టి ప్రతిపక్ష సభ్యులు, తెన్నేటి విశ్వనాథంగారు వ్యవహారాలు చేయడం బాగుగాలేదు. ఎందుచేతనంటే యిది ఆర్టికల్ 347 కు వ్యతిరేకమని నిర్వచించడం తన వుద్దేశాలను తప్పుగా భావించడానికి అవకాశం వుంటుంది. ఆ అవకాశాలు అల్పసంఖ్యాకులకు యివ్వవద్దని యీ బిల్లును నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా ! Official language bill తెలుగే మన రాష్ట్రానికి రాష్ట్రభాషగా వుండాలనేటువంటి ఉద్దేశంతో గోపాల కృష్ణయ్యగారు ఎంతో పట్టుదలతో ప్రవేశపెట్టటం Select కమిటీలో కూడా చాలా తీవ్రంగా చర్చించి చేయడం జరిగింది. అప్పుడు కొన్ని అభిప్రాయాలు వచ్చాయి. మా పార్టీ తరఫునకూడా అభిప్రాయాలు వ్యక్తం చేశాము ఈ రోజు మన రాష్ట్రంలో వున్నటువంటి పరిస్థితులు, దేశం మొత్తంమీద భాషా సమస్యమీద వున్నటువంటి వైఖరి వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకుని మా అభిప్రాయాలను వ్యక్తం చేశాము. భారతదేశం మొత్తం మీద హిందీ జాతీయ భాషగా వుండాలని చెప్పి వున్నప్పటికి కొంతమంది తీవ్రమైన వ్యతిరేకం చూపిస్తుండటంవల్ల కొంచెం నెమ్మదిగా పోవాలనేటువంటి అభిప్రాయం ruling పార్టీలో వున్నటువంటి వారు వ్యక్తం చేస్తూ వచ్చారు. ఆ రకంగా చూస్తే ఈ నాటికి కూడా ఇంగ్లీషుపోతే ఎట్లా అని బాధపడేవారు లేకపోలేదు. ఇప్పుడు Universities లో కూడా medium of instruction మాతృభాషలో వుండాలనే దానికి అభ్యంతరం చెప్పేవారు లేకపోలేదు. ఇది వున్నటువంటి పరిస్థితి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకున్నప్పుడు మన మాతృభాషనే official language గా declare చేయవలసిన అవసరం వుంది. చేస్తున్నటువంటి బిల్లు తెలుగును official language గా చేస్తున్నది గనుక నేను ఈ బిల్లును బలపరుస్తున్నాను. అయితే ఈ బిల్లు వచ్చినప్పుడు కొన్ని అభిప్రాయాలు వ్యక్తం అయినాయి. మొదటిది ఉర్దూ భాష మిగిలిన మైనారిటీ భాషల విషయం ఏమిటి. ఈ విషయం ఆలోచించినప్పుడు మాత్రం ఈ ప్రాంతంలో వున్నటువంటివారికి ఒక విజ్ఞప్తి

చేస్తున్నాను. మద్రాసులో దాదాపు 50 లక్షలు ఆంధ్రులు తెలుగుమాట్లాడే వారు వున్నారు. అక్కడ మనకు యే రకమైనటువంటి protection లేదు. Schools పెట్టడానికి వారు నిరాకరిస్తున్నారు. తెలుగుభాషను పూర్తిగా హతమారుస్తున్నారు అంటే ఆశ్చర్యం ఏమీ లేదు. అంతమాత్రాన మనం యిక్కడ తీసుకోవలసిన వైఖరి ఏమిటి? మన సరిహద్దుల్లో వాడకంలో వున్నటువంటి తమిళం, మరాఠీ, కన్నడం వీటికి మనం తీసుకోవలసిన ప్రత్యేకమైనటువంటి శ్రద్ధలు వున్నాయా లేదా? అక్కడ మద్రాసు ప్రభుత్వం తెలుగును పూర్తిగా నామరూపాలు లేకుండా ప్రయత్నం చేస్తున్నారు. మద్రాసు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి తెలుగు వారికి రక్షణ కల్పించాలనే ప్రయత్నాన్ని అంగీకరించి వుండదు. అలాంటప్పుడు మైనారటీ భాషలపట్ల ఏమి వైఖరి తీసుకోవాలనేది, దాన్ని గురించి మాపార్టీ తరఫున మేము చెప్పాము. 1962 లో అంతకు పూర్వం కూడా సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా ఉర్దూభాషను గురించి notifications issue చేశారు. 5, 6 సంవత్సరాలు ఆచరణలో వుంది. రామచంద్రరావు గారు గాని, దేశపాండేగారు గాని, అభ్యంతరం చెప్ప లేదు, అది అమలులో వుంది. ఈ ప్రాంతంలో అంతా ఏకగ్రీవంగా అంగీకరించి ఒక అభిప్రాయానికి వద్దాం. Notification ఆచరణలో వుంది. అయితే అప్పుడు Official language లేదు. Official language ఇంగ్లీషే వస్తున్నది. యిప్పుడు Official language మారిపోతున్నది. ఉర్దూ భాషకు మిగిలినటువంటి మైనారటీ భాషలకు యేవిధమైనటువంటి రక్షణలు యివ్వాలి అనేటువంటి సమస్యలు వస్తాయి, దానికి యిప్పుడు మాతృ భాష తెలుగుతోపాటు, తెలుగు Official language తోపాటు యింకో Official language వుంటుదని మాత్రం మేము చెప్పడంలేదు. కాంగ్రేసు చెప్పింది అని నేను అర్థం చేసుకోవడంలేదు. ఒకే భాష తెలుగు భాష Official language గా వుంటుంది. దానికి యేరకమైనటు వంటి అభ్యంతరం ఎవ్వరికీ కూడా వుండదు; లేదు, ఉర్దూ place ఏమిటి, యిక్కడ ఎక్కువ మందికి ఉర్దూ తెలుగు, ఎక్కువ మంది మాట్లాడేటటువంటి వారు ఉన్నారు యిప్పటివరకు యీ ప్రాంతంలో Official language గా వుంటూ వచ్చింది. 62 లో దానికి protections యివ్వబడ్డాయి. 5, 6 సంవత్సరాలు ఆచరణలో వున్నాయి. మేము చెప్పింది ఏమిటి అంటే 1962 నవంబరులో కాంగ్రేసు ప్రభుత్వం ఏవి అయితే రక్షణలు, protections యిచ్చిందో అవి కాపాడ బడాలి, సుస్థిరంగా కాపాడ బడాలి. Official Bill వచ్చేటప్పటికి భేదం వస్తుంది. Notification తాత్కాలికంగా ఒకటి యిచ్చారు, దాన్ని మరల ఏ నిమిషమైనా మార్చడానికి వీలువుంటుంది. మనం యిచ్చాం దానిమీద వెనక్కు పోటు, మీరు పోకపోవచ్చు మీరు కాకపోతే మరొకరు ఎవరైనా పోవడానికి ప్రయత్నం కూడా చేయలేనటువంటి ఉద్దేశంతో మేము దానికి statutory provision యివ్వాలని చెప్పాము. అది అంగీకరించినట్లయితే ఉర్దూ భాషమీద issue చేసిన notification మీద యిప్పటివరకూ నిలబడ్డటువంటి వారు వెనక్కుపోమని గుర్తించినట్లయితే అప్పుడు మనం ఏమిచేయాలి, తప్పకుండా కల్పించి తీరాలి. Statutory provision యివ్వవలసిందని

చెప్తున్నారు. ఏరకంగా యివ్వాలన్నదే సమస్య. ఆనాడు విశ్వనాథం గారు చెప్పింది అర్థం చేసుకున్నాను. మిగిలిన వారు చెప్పింది అర్థం చేసుకున్నాను. బిల్లులో ఎట్లా provide చేయాలనేటువంటిది వచ్చింది. ఎట్లా చేయాలని అంటే నేను ఏమీ lawyer ను కాదు. law Department చేసినట్లయితే చాలావరకు నాకు నచ్చదు కూడాను. అయినప్పటికి దానిలో provide చేసేదానికి లేనిపోని అనవసర సమస్యలు తెచ్చిపెట్టడం పనికిరాదు, సమస్యవున్నదా లేదా అని కన్ను మూసుకుంటే పొరపాటే అవుతుంది అని నా అభిప్రాయం. గతంలోను అనేక meetings పెట్టి తీర్మానాలు చేసిన ఘటనలు కూడా వున్నాయి. వున్నప్పటికి ఏ పిల్లలమర్రో, కమ్యూనిస్టుపార్టీ తీసుకు వచ్చిందని ఎవరైనా అనుకున్నా ప్రచారం చేసిన అది పొరపాటని నేను మనవిచేస్తున్నాను. వున్నప్పటికి దానికి ఎట్లా చేయాలనేటువంటి సమస్య వచ్చింది. అందువల్లనే ఉర్దూకు యివ్వాలని చెప్పడం, అయితే మిగిలిన వాటికి యివ్వక్కర్లేదా? తప్పకుండా యివ్వాలి. Border languages వున్నాయి. చిత్తూరు జిల్లా ప్రాంతంలో తమిళం మాట్లాడే వారు వున్నారు. ఆ భాష పూర్తిగా పోవాలని మీరు కోరు తున్నారా? ఎవ్వరూ కోరడంలేదు. మామటుకు మేము కోరం. అట్లాగే మహారాష్ట్ర భాష మాట్లాడేటటువంటి వారు వున్నారుగదా అని వారు అది మాట్లాడకుండా పోవాలని ప్రయత్నం మనం ఎందుకు చేయాలి. కొంత ఖర్చు అయితే అవుతుంది. అది మరో విషయం, ముఖ్యమైనటువంటి విషయం ఏమిటి అంటే మైనారటీ languages కు మన రాష్ట్రంలో హామీ వుండి తీరాలి. రామచంద్రరావుగారు మేము చెప్పింది ఎట్లా అర్థం చేసుకున్నారో తెలియదు గాని వారితో మాట్లాడిన తరువాత నాకు అర్థం అయింది ఏమిటి అంటే ఉర్దూ భాషలో మిగిలినవి కూడా చేసినట్లయితే మహారాష్ట్ర, కన్నడం, తమిళం, ఒరియా 4 భాషలు పెట్టాలనేటటువంటిది చెప్పారు. తప్పకుండా చేయవలసిందే నాకు అభ్యంతరం లేదని చెప్పాను. బిల్లులో పెట్టిన తరువాత ఏమి అవుతుందో కోర్టులో ఏమి చేస్తామో తరువాత చూచుకుందాము. కోర్టులు ఐక్యం కలుగజేసుకుంటే కలుగజేసుకోకుండా మళ్ళీ మనం శాసనం చేసే హక్కు వుంది. అంతే కాదు కోర్టులు ఏమో చేయబోతాయని ఈ రోజున ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం చేయవలసి వచ్చేటప్పటికి పరిష్కారం చేయకుండా వెనుకంజ వేయడం సరియైంది కాదు. విశ్వనాథంగారు ఒక pertinent point raise చేశారు. నేను ముఖ్యమంత్రిగార్ని కోరేది ఏమిటి అంటే Clause—లో official language అనేటటువంటిది ఒకటే వుంటుంది. Clause 2 లో..The official language of the State of Andhra Pradesh shall be Telugu. అని ఉంది. దాని తరువాత తెలుగును ఎప్పుడు official purpose కు use చేస్తారో పెట్టారు అనుకోండి. Commission ఏర్పాటు చేస్తామన్నారు. దాన్ని తొందరగా వేయాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత అన్నింటి కంటే dispute చేస్తున్నటువంటిది Clause 7 దీంట్లో ఉర్దూ or any other language అని అన్నారు. నిజమే అనుమానం తప్పకుండా కల్గుతుంది. ఉర్దూ అని వాడారు. ఉర్దూ వాడటానికి Constitution అంగీకరించి మిగిలిన

4, 3 భాషలకు రాజ్యాంగం ఎట్లా అడ్డం వస్తుందో నాకు బోధపడటంలేదు. 4 కూడా వచ్చేటట్లు యిస్తే అసలు చర్చ జరిగేదే కాదు. విశ్వనాథంగారు చెప్పినట్లు ఈ బిల్లు యిప్పటికే pass అయిపోయేది. కాంగ్రెసు తరఫున మహమ్మదు యిస్మాయిల్ కూడా చెప్పారు. యివి పెట్టెటట్లయితే అభ్యంతరం లేదని దానివల్ల వచ్చే నష్టం ఏమీ లేదు. కాంగ్రెసు పార్టీని, ముఖ్యంగా ముఖ్యమంత్రిగార్ని కోరేది ఏమిటి అంటే యింతకంటె complicate చేయకుండా ఈ 4 భాషలు కూడా యిందులో include చేసినట్లయితే తేలిగ్గా సమస్య పరిష్కారం అయిపోతుంది. దానికి ఎవరికి ఏరకమైన అభ్యంతరం కూడా వుండదు. అందువల్ల దాన్ని అంగీకరించాలని అంతకంటే ముఖ్యంగా గోపాల కృష్ణయ్యగారు వ్రాసిన సవరణ మా సవరణకంటే బాగుంది. దాన్ని ఆమోదించినట్లయితే దాంట్లో ఏ విధమైన యిబ్బంది వుండదు. అందరూ ఏకగ్రీవంగా ఏ ఒక్కరి వ్యతిరేకత లేకుండా pass చేసే మార్గం మన చేతులో వుంది. ఒక slight amendment మీరు ఏది అయితే చేశారో దాన్ని చేయమని చెప్పుతున్నాము. దాంట్లో యింకో amendment కూడా నేను యిచ్చాను. మళ్లీ యిన్ని తడవలు మాట్లాడడానికి అవసరం లేకుండానే యిక్కడే చెపుతున్నాను. "Provided that the safeguards that are in vogue for the minorities shall be continued." అని పెట్టినట్లయితే ఏ విధమైన యెటువంటి యిబ్బంది వుండదు. యింత ప్రధానమైనటువంటి చట్టాన్ని చర్చించేటప్పుడు బయట కూడా అభిప్రాయ బేధాలు లేకుండా అందరూ ఏకగ్రీవంగా మాత్రమే కాదు. అత్యధిక మెజారిటీ కాదు అందరూ కూడా అంగీకరించేందుకు ఓటుకు కూడా వ్యతిరేకంగా లేకుండా మనస్సులో యేవిధమైనటువంటి అనుమానాలకు అవకాశాలు లేకుండా pass చేయడానికి ఆస్కారం వున్నప్పుడు మేము ముఖ్యమంత్రిగార్ని కోరేది ఏమిటి అంటే యివి ఆమోదించండి, దీన్ని pass చేసి అందరూ సంతోషంగా పోవచ్చు. బయట కూడా ఏవిధమైన ఉద్రేక పరిస్థితులు వుండవు అని చెపుతూ మా సవరణను ఆమోదించి బిల్లును pass చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—ఒక submission అధ్యక్షా, ఒక పార్టీ శాసన సభ్యునిగా వున్నాను. కనుక నా అభిప్రాయాన్ని చెప్పుకోంటానని మనవి చేస్తున్నాను. రెండుసార్లు అడిగినాను. కాని అవకాశం యివ్వలేదు. ఒక పార్టీకి సంబంధించిన అభిప్రాయం తెలుపుకొనుటకు అవకాశం యివ్వకపోయినచో, నేను యిక్కడ వుండి ప్రయోజనం లేదు. ఊరికే వుండాలి, కనుక సభనుండి బయటికి వెళ్లిపోతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒక పార్టీకి సంబంధించినవారు. వారిని మాట్లాడనిస్తే మంచిది.

Mr. Deputy Speaker :—I never meant that I do not allow him. There were 17 or 18 names with me. He has just walked out by making a statement. He did not condescend to sit here. Concluding speech తరువాత ఎవరికి అభ్యంతరం వుంటున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మేము పిలుచుకున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మీ concluding అయినా ఫరవాలేదు. వారికి అనేక సంవత్సరముల అనుభవం వుంది. వారు వచ్చి తప్పకుండా మాట్లాడాలి.

Mr. Deputy Speaker :—He came to me and requested me and I said I will consider as the time is short.

Sri Tenneti Viswanatham :—We want the opposite side to be sympathetic and harmonious. We have already given amendments. That is why I requested the Chief Minister to say something before hand to avoid all this criticism. If an M.L.A. is not allowed to speak, it will not be allright.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—శర్మగారు వచ్చారు.

*Sri K. Brahmananda Reddy:* —I have no objection if the hon. Member is given some 2 or 3 minutes to speak.

*Mr. Deputy Speaker :*—I personally feel that he should have an opportunity. He came to me and I told that there are a number of speakers and I shall see.

*Sri T.K.R. Sarma:*—Even before calling the leader of the opposition I just tried . . . . .

*Mr. Deputy Speaker :*—After calling the leader of opposition, you made a representation.

*Sri T.K.R. Sarma :*—I am thankful for having been permitted to speak on this occasion.

*Mr. Deputy Speaker :*—I am also very glad.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—అధ్యక్షా, యీ బిల్లును గురించి సభ్యులందరూ మాట్లాడిన తరువాత ఒక విషయం దృష్టికి కనపడుతున్నది. దానిని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఇందులో సెంటిమెంటలిజమ్ అనవసరం. ఉర్దూ అన్నంత మాత్రాన, దానికి communal colour యిచ్చే పద్ధతి చాలా గర్హనీయమైనదని మనవి చేసుకొంటున్నాను. ఉర్దూకు ప్రాతినిధ్యం వుండాలా, లేదా అనే విషయంలో మనం ఒకటి గుర్తుంచుకోవాలి. ఆంధ్ర ప్రదేశ్ యేనాడు ఏర్పడింది? తెలంగాణాలో యెంత కాలంనుండి ఉర్దూ అధికార భాషగా వుంటూ వచ్చింది? అంతేకాక సామాన్య ప్రజలకు వ్యవహారికంగా యెంత కాలంనుండి ఉపయోగ పడుతున్నదనే విషయంకూడా దృష్టిలోకి తీసుకోవాలి. దానికి ఒక సెంటిమెంటలిజమ్, కమ్యూనలిజం, కాక మరొక దృక్పథం యివ్వడమనేది సమంజసమైనదికాదని మనవి చేస్తున్నాను. క్లాజు '7' లో ఉర్దూకు బదులు యితర

భాషలనుకూడా చేర్చినంత మాత్రాన objection వుండదు. దానికి ఒక colour యిచ్చి ప్రత్యేకవాతావరణం create చేసే ప్రయత్నాలుంటే సమంజసంకావనే నాఅభిప్రాయాన్ని తెలియజేస్తూ తమకు మరొకసారి కృతజ్ఞత తెలుపుకొంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, కొంత ఆలస్యమైనప్పటికి, అధికార భాషగా తెలుగునుచేసే చట్టాన్ని మనమంతా యీరోజు చేసుకుంటున్నందుకు సంతోషం. అధికార బిల్లుగా తెస్తామని చెప్పగానే non-official Bill గా తీసుకొనివచ్చే గోపాలకృష్ణయ్యగారుకూడా ఉపసంహరించుకొన్నందుకు, వారికి నాధన్యవాదాలు. భాష అనేది ఒక సెంటిమెంటల్ matter కూడా. విశ్వనాథం గారన్నట్లు certain times mislead చేసేట్లుగా వుంటే inflamatory గా వుంటుంది. మాతృభాషపై ప్రేమవుండడం ఒక ఎత్తు. ఇతర భాషలపై ద్వేషం లేకపోవటం మరొకఎత్తు. దేశంలో భాషాసమస్యను అర్థం చేసుకొన్నట్లయితే యింకొకభాషను ద్వేషించుకొంటూవుంటే యిలాంటి సైకలాజికల్ వాతావరణం యేర్పడుతుంది. ఆంధ్రప్రదేశ్ యేర్పడినప్పటినుండికూడా భాషలవిషయంలో మనమాతృ భాషకు ప్రోత్సహమిచ్చుకుంటూ minority భాషలకు కూడా యిబ్బందేమిలేకుండా ఉదారంగా ఎవరిమాతృభాషను వారు నేర్చుకొనడానికి సౌకర్యాలు కలుగజేస్తున్నాం. పరాష్ట్రమైనాసరే ఆ రాష్ట్రంలో ఒకభాషతప్ప మరొకటి వుండకూడదనే అవకాశం కల్పించకూడదని అనుకొంటె, అదివారి పొరపాటుకావచ్చు. కాని మన ఉదారత పొరపాటుకాదని మనవి చేస్తున్నాను. పోయిన 1, 2 సంవత్సరాలలో దేశంలో హిందీ, ఇంగ్లీషు వగైరా భాషలు వుండాలనే విషయంలో కూడా మన రాష్ట్రంలో తీసుకొన్న వైఖరి, కేవలం రాష్ట్రప్రభుత్వమే కాదు, మన ప్రతిపక్షనాయకులైన వెంకటేశ్వర్లుగారు, మక్దుంమొహిద్దీన్, తెన్నేటి విశ్వనాథం, గోపాలకృష్ణయ్యగారు, స్వతంత్ర పార్టీవారు, తదితర స్నేహితులు కూడా ఒక line adopt చేసుకొన్నాం. దేశంలో మనపెద్దలు, పూర్వీకులు చట్టాలు చేసుకొన్నట్లు, దేశంలో హిందీ నేషనల్ భాషగా వుండాలనీ, దానితోపాటు ఇంగ్లీషునుకూడా వుంచుకొనినచో మంచిదనీ, అనేకవిషయాలలో ఉపయోగపడుతుందనే దృక్పదాన్ని వెల్లడించాం. అదియెంతో సమంజసమైనదని అనుకొంటున్నాను. అక్కడ అక్కడ అలజడి జరిగినా, ఉద్రిక్తపరిస్థితులలోకి పోకుండా అదుపులో పెట్టిందనికూడా మనవి చేస్తున్నాను. కాబట్టి కేవలం యిక్కడ అభిప్రాయభేదాలు లేవు. Official Language of the State is Telugu. దానికి equate చేసే భాషను మరొకదానిని పెట్టడంలేదు. ఎవరుకూడా కోరడంలేదు. కోరినవారుకూడా లేరు. అందులో యేమాత్రం అనుమానంలేదు. ఉర్దూపేరు ఎందుకువ్రాసినారు అనేది తప్ప మరియితర అభిప్రాయాలు కనపడడంలేదు. మీరు టి. కె. ఆర్. శర్మగారిని మాట్లాడించారు. నాకు చాలాబలం వచ్చింది. వారు ఒక్కరే అయినా, వారిది ఒకపార్టీ. గోపాలకృష్ణయ్యగారు, వెంకటేశ్వర్లుగారుకూడా బాగానే మాట్లాడినారు. కాని కొంచెం అభిప్రాయం వెల్లడించారు. దేశం యొక్క

integration, unity వగైరాలు చూచినప్పటికీ మైనారటీ భాషలవిషయంలో, యీ రాష్ట్రంలోనేకాదు, మహారాష్ట్రలోకూడా యేదైనా మైనారటీ భాషలు వుంటే వారికికూడా కొంతవరకు రక్షణ కల్పించడం అవసరం. నేను పూనా వెళ్లాను. తెలుగువారు అక్కడ $1\frac{1}{2}$ లక్షలన్నారు. బొంబాయిలో 6, 7 లక్షలు వున్నారు. 50 లక్షలకు పైగా టమిలినాడులో వున్నారు. వారేదో చేయలేదు కాబట్టి మనం చేయకూడదనేటటువంటిది సరైన మాట కాదు. నేషనల్ ఇంటిగ్రేషన్‌లో అల్పసంఖ్యాకులకు విశ్వాసం కల్పించటంలో గొప్పతనం ఉన్నదిగాని, వారికి ఇది అవసరం లేదు, అది అవసరం లేదు అనటంలో న్యాయం లేదు. అందుచేత నలుగురు పిల్లలు ఉన్నాసరే, మరాఠీ నేర్చుకొంటామంటే మరాటి, మళయాలం నేర్చుకొంటామంటే మళయాలం, కన్నడం నేర్చుకొంటామంటే కన్నడం, ఏ భాష అయినా సరే, నేర్చుకోనివ్వండి—తప్పేమిటి ? ఈ దేశంలో అనేక వ్యాపారాల రీత్యా, అనేక వృత్తుల రీత్యా, కొంతమంది ఇతరులు ఇంకొక చోటికి వెళ్లినపుడు వారి మాతృభాష నేర్చుకోవటంలో—ప్రభుత్వం వారికి ఎందుకు ఇబ్బందులు కల్గించాలి ? దానివల్ల కొన్ని వేల రూ. లు ఖర్చు అయినా ఇబ్బంది ఏమిటి ? ఇంకొకరు ఎవరో సంకుచిత దృష్టితో చూస్తే, మనం కూడ ఆ కోణంనుండే ఎందుకు చూడాలి ? — అనేది మనం నిష్పక్షపాతంగా ఆలోచించాలి. దీనిలో లేనిపోని భావాలు పెట్టుకొని వాటిని యీ భాషా సందర్భంలో ఉద్రేకంలోకి పోయి ద్వేషాలలోకి తీసుకు వెళ్లటం మంచిది కాదు. ఉర్దూ విషయంలో-ఇది ఒక మతంతో జోడించి చూస్తున్నారు. అది పొరపాటు అని మనవిచేస్తున్నాను. ఉర్దూను భాషగా మాత్రమే చూడాలి. నాకు వచ్చిన ఉర్దూలో మొన్న చెప్పాను. 'మజహబ్‌నహి జబాన్‌కి నుక్తనజర్ సె దేఖియే''. (హర్షం)

కాబట్టి, మనం హిస్టారికల్ సర్కమ్‌స్టెన్‌సెస్ చూసుకోవాలి. అపోజిషన్ పక్షంగాని, కాంగ్రెస్ పక్షంగాని—ఎవరూకూడ, ఇదివరకు ఉర్దూ, కన్నడము, మహారాష్ట్రము, మళయాలము, తమిళము, గుజరాతి, బెంగాలీ-ఏ భాషకైనా సరే, ఇక్కడ ఇచ్చిన రక్షణలు గాని, సౌకర్యాలుగాని ఇపుడు తీసివేయమని అడగటం లేదు. ఎక్కువచేయమనీ అడగటంలేదు. ఇపుడు ఉర్దూ అనే మాట ఇందులో చేర్చటంవల్ల మరాటి ఎందుకు పెట్టకూడదు, అంటున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఉర్దూ అనేది ఒక్కటే పెట్టటం వల్ల.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అది పెడితే-మాది కూడ పెట్టండి అనే కదా ? లేక ఇది పెట్టకపోయినా అది తీసివేస్తే సరిపోతుంది అనే కదా ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—నాకు ''జబాన్ సె'' నే కాదు, ''మత్ సే భీ'' విద్వేషం లేదు. బోర్డర్ ఏరియాస్‌లో ఉన్న అన్ని లాంగ్వేజెస్ అఫీషియల్ లాంగ్వేజెస్ చేయాలనే మా పార్టీవారం ఎపుడు చెబుతున్నాము. మా మనసులో ఉన్నదే మీ మనసులో ఉన్నది. కాని ఇక్కడ వ్రాతలో ఇంకొక మోస్తరుగా ఉన్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— మా మనసులలో క్లియర్‌గానే ఉన్నది. కాని, మీరు చెప్పటానికి అది డెలికేట్ అయి, వేరే భాషలో చెబుతున్నారు తప్ప, మరేమీ లేదు. నేను మనవి చేసేది పాపులేషన్ చూసుకోవాలి. దేశంలో పరిస్థితులు చూసుకోవాలి. కాన్‌స్టిట్యూషన్‌లో పేర్కొన్న భాషలు చూసుకోవాలి. ఆ భాషల వారికి మనదేశంలో ప్రతి స్టేటు ఉన్నదా లేదా అనే విషయం చూసుకోవాలి. ఉర్దూ భాష మాట్లాడే వారిలో మహమ్మదీయులు ఉన్నారు. హిందువులు ఉన్నారు అనేది మనం గ్రహించాలి. మన డిప్యూటీ స్పీకర్‌గారి మాతృభాష మరాటీ అయినా, వారు ఉర్దూభాష చక్కగా మాట్లాడగలరు. ఇక, మన లా మంత్రిగారు ఉర్దూభాషలో పండితులు. ఇంగ్లీషు-ఇంగ్లీషు అని కేకలు పెడతారుగాని, యీ దేశంలో నూటికి ఇద్దరికైనా ఇంగ్లీషు తెలుసునా ? ఇంగ్లీష్ ఉండాలి లేకపోతే చచ్చిపోతాం—అని చెబుతారు. ఇది మనకు హిస్టారికల్ సర్కమ్‌స్టెన్‌సెస్ వల్ల వచ్చిన భాష. దురదృష్ట వశాత్తు బ్రిటీష్‌వారి ఈస్ట్‌ఇండియా కంపెనీ పాలననుండి వారి పరిపాలనలో వచ్చిన భాష. ఆ విధంగా నేర్చుకోవలసి వచ్చింది కాబట్టి, దానికి అంత ప్రాముఖ్యత ఇవ్వవలసి వచ్చింది. అట్లాగే ఇక్కడ వెనకఉన్నటువంటి ప్రభుత్వంలో అందరూ కూడ ఉర్దూను నేర్చుకోవలసి వచ్చింది ఇక్కడ ఉర్దూ వచ్చిన వారు అన్ని పార్టీలవారిలోనూ ఉన్నారు. ఇక్కడ పాపులేషన్ రీత్యా, ముస్లిములు 25, 30 లక్షల మంది ఉన్నా, ఉర్దూ చక్కగా మాట్లాడేవారు ఇంకా 30, 40 లక్షల పై చిల్లర ఉన్నారు. దాని దృష్ట్యా మనం మొట్టమొదటి నుండి చెబుతూ వచ్చాము. ఏ ముఖ్యమంత్రి వచ్చినా చెప్పారు. శాసన సభలో ఎపుడు చర్చ జరిగినా దానిని గురించి ఏమీ తర్కము రాలేదు. మనం అపుడు అన్నాము, అది సెకండ్ రీజినల్ లాంగ్వేజె అని. అందువల్ల నేను మనవి చేసేది—దీనిలో పెట్టినందువల్ల ఏమీ పొరపాటులేదు. ఏమైనాసరే, ఇతర మైనారిటీ లాంగ్వేజెస్ కూడ ఎందుకు పెట్టకూడదు అంటున్నారు. పెట్టవలసినదే, కాన్స్టిట్యూషన్‌లో చెప్పిన 14 భాషలు ఎన్యూమరేట్ చేయాలి. కాని, అది అనవసరమైన మాట. అయితే ఒకటి మనవిచేస్తున్నాను. ఏదైతే మహారాష్ట్రం కానివ్వండి, కన్నడం కానివ్వండి, తమిళం కానివ్వండి, గుజరాతీ కానివ్వండి, ఏ మైనారిటీ లాంగ్వేజికి అయినా సరే యీ రాష్ట్రములో ఇదివరకు ఇచ్చినటువంటి ఏ సౌకర్యములైతే ఉన్నవో, అవన్ని ఇపుడుకూడ ఖచ్చితంగా అమలులో ఉంటాయి, సందేహం లేదు. ఈ చట్టం పాసైన వెంటనే ఆ నోటిఫికేషన్స్ లా మినిస్టరుగారు ఆ ఏరియాస్‌కు దానిని స్పెసిఫై చేసి ఇచ్చేస్తారు. కాబట్టి ఇతర మైనార్టీలాంగ్వేజెస్ వారు ఏమాత్రం ఎపుడూ సందేహ పడవలసిన అవసరం లేదని నేను యీ శాసన సభావేదికనుండి మనవిచేస్తున్నాను. కాబట్టి, దయచేసి ఇక ఇతర చర్చలకు అవకాశం లేకుండా—ఇపుడు వ్యవధికూడ తక్కువ ఉంది కాబట్టి ఏకగ్రీవంగా దీనిని పాస్ చేస్తే, మనకు, శాసనసభకు కూడ మంచి గౌరవము: ప్రజలు కూడ బాగా హర్షిస్తారని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. D.puty Speaker:—In his view point, other languages mean ?

Sri K. Brahmananda Reddy:—Whatever concessions or safeguards or wh..tever will be given by notification.

Mr. Deputy Speaker:—These minority languages.

Sri K. Brahmananda Reddy:—Yes.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పింది మేము ఇలా అర్థం చేసుకోవచ్చునా ? క్లాజు 7 సెక్షన్ అయిపోయిన వెంటనే. ఏ రోజున అయితే నోటిఫికేషన్ ఇస్తారో ఆ రోజున ఒక్క ఉర్దూకే గాక, మరాటీ, కన్నడ, ఒరిస్సా భాషలకు కూడ నోటిఫికేషన్ సైమల్ టేనియస్‌గా ఇవ్వటమే గవర్న అభిప్రాయమా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మాకు ఏమీ ఆక్షేపణలేదు; ఇస్తాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఆ కారణంచేతనే నేను మొదట్లో అడిగాను—అదే చెప్పండి, తగాదాలన్నీ పోతాయి అని.

శ్రీ వి. శ్రీకృష్ణ—అధ్యక్షా, క్లాజు 7 కొంచెం పరిశీలించమని చెబుతున్నాను.

"The State Government may,from time to:ime,by notification in the Andhra Pradesh Gazette. direct the use of Urdu or any other language or languages in addition to the T.luge language, in the interests of persons speaking such language or languages in such areas and for such official purposes of the State and for such periods, as may be specified in the notification".

"For such periods" అని ఉన్నది. అంటే ఇవన్నీ ఫ్లరిష్ కావాలని, ప్రతి లాంగ్వేజ్‌కి ఎంకరేజ్‌మెంట్ ఇవ్వాలని—కాని, ఫర్ సచ్ పీరియడ్స్ అని అంటే 1967 తర్వాత యీ భాష ఉండకూడదని....ఇట్లాంటివన్నీ ఇందులో ప్రొవిజన్ పెట్టుకొన్నారు. అది పొరపాటున పడ్డదా ? "ఎందుకు ఫర్ సచ్ పీరియడ్" అని పెట్టారు ? for such period అంటే దాని ఉద్దేశ్యము ఏమి ? అది ఉండటం మంచిదికాదని మా అభిప్రాయము. మంత్రిగారు చెప్పిన ఉద్దేశ్యం రీత్యా, వారిచ్చిన హామీ రీత్యా, ఆ స్పిరిట్ రీత్యా for such period అన్నిది తప్పనిసరిగా తొలగించటము భావ్యము. ఫర్ సచ్ పీరియడ్స్ అనే భాగం తొలగిస్తే చాలా బాగుంటుందని అది చాలా అవసరమని మనవిచేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఇపుడు ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్నదానికి ఆ నోటిఫికేషన్ ఇస్యూ చేస్తారు. అందులో పీరియడ్ అన్నది పెట్టటం మానివేస్తారు. కాబట్టి అది ఆందరికి సర్వజనసామరస్యంగా ఉంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మీరు చెబితే ఒప్పుకోకపోవటం ఉంటుందా ? ఒప్పుకొన్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నోటిఫికేషన్‌లో పీరియడ్ మెన్షన్ చేయవద్దు అంటారా ? బిల్లులో పీరియడ్ మెన్షన్ చేయవద్దు అంటారా ?

శ్రీ వి. శ్రీకృష్ణ—బిల్లులో.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—బిల్లులో కాదు.

శ్రీ వి. శ్రీకృష్ణ:—బిల్లులో ఫర్ సచ్ పీరియడ్స్—అని ఎందుకండి ? ఎవరు ఏ లాంగ్వేజ్ మాట్లాడినా దానికి అన్ని విధాల సహకరించి, దాని అభివృద్ధికి తోడ్పడతామని మంత్రిగారు ఇచ్చిన హామీకి యీ బిల్లులో for such period అని పెట్టటానికి చాలా కాంట్రడిక్షన్‌గా ఉంది. కాబట్టి for such period అన్న శబ్దాలు తీసివేయటం అన్ని విధాలా మంచిది.

శ్రీ పి. వి. నరసింహారావు :—వెంటనే వచ్చే నోటిఫికేషన్‌లో ఎక్కడా ఏమీ యీ టైమ్‌వరకే పెడతామనే మాట ఏమీ ఉండదు. ఇది ఎందుకు పెట్టటం జరిగిందంటే—దీనిని కొంత సానుభూతితో ఆలోచిస్తే దీనియొక్క రిలవెన్స్ తెలుస్తుంది. రేపు ఇంకేమైనా లాంగ్వేజ్‌వారు కోరవచ్చు; యీ మూడు నాలుగు లాంగ్వేజెస్‌వారే కాకుండా. హైదరాబాద్ దాదాపు ఒక భారతదేశంగా పరిణమిస్తున్నది. చాలా రాష్ట్రాలవారు ఇక్కడకు వచ్చి సెటిల్ అవుతున్నారు. ఇంకో భాషకు ఏమైనా సౌకర్యాలు ఇవ్వవలసివచ్చినపుడు పాపులేషన్ మొదలైన వాటి రీత్యా. మార్పులు వచ్చినపుడు ఒక్కొక్కప్పుడు ఎక్స్‌పెరిమెంటల్‌గా కూడ చేయవలసి ఉంటుంది. కొంతకాలం వరకు దానిని ప్రయోగించి చూడవలసి ఉంటుంది. కాబట్టి—దానికొరకు—అని పెట్టుకొన్నాముగాని, ఇది ఉర్దూకుగాని, మరాటీకిగాని పది ఏళ్ళు ఇచ్చి, తర్వాత అనేద్దాము అనే మాట మాత్రం కాదు అని మనవిచేస్తున్నాను.

